| Title of the Work | Title of the Work |
|---|---|
| 1. మడిమెను పట్టుకొనినవాడు | 2. నా కుమారి (రూతు) |
| 3. జప్నత్పనేహు | 4. నా స్నేహితుడు |
| 5. ఆసెనతు | 6. హన్నాకృప సజీవసాక్ష్యాలు - 1 |
| 7. అపొస్తలుడు | 8. హన్నాకృప సజీవసాక్ష్యాలు - 2 |
| 9. బర్నబా | 10. ప్రయాణంలో ఓ మజిలీ |
| 11. తిమోతి | 12. నాజరు (సమ్సోను జీవిత చరిత్ర) |
| 13. నా చిత్తానుసారుడు | 14. సువార్తలలోని యేసుకథ |
| 15. గుంట నుండి మింటికి | 16. యేసుకథ రెండవ భాగము |
| 17. విశ్వాసంలో ఓ మెట్టు | 18. యేసుకథ మూడవ భాగము |
| 19. విశ్వాసంలో మరో మెట్టు | 20. జీవనమంతయు |
| 21. తోటలో పనివాడు | 22. విశ్వాసము విజయము -1 |
| 23. గోత్రకర్త (యాకోబు) | 24. విశ్వాసము విజయము -2 |
| 25. నా కుటుంబము | 26. విశ్వాసము విజయము -3 |
| 27. నా దూత (బాప్తిస్మమిచ్చు యోహాను) | 28. హదస్సా |
| 29. మిక్కిలి సాత్వికుడు | |

WHEREAS, **KODAVATIKANTI EMMANIAL RAJENDRA (Aadhar No: 5663 3849 4932)** S/o. Samuel Rajendra, aged about 56 years and resident of D.No: 54-1-24, Clough Peta 5th Line, Ongole, Prakasam District, Andhra Pradesh – 523 001 (hereinafter termed **ASSIGNEE**), is desirous of acquiring the entire right, title, and interest in and to said WORKS and in and to any copyrights thereon arising and/or granted in the Andhra Pradesh/India and foreign countries;

NOW, THEREFORE, the AUTHOR in consideration of the natural love and affection for the ASSIGNEE, the latter being the SON, the AUTHOR hereby transfer and assure to the use of the ASSIGNEE, freely and voluntarily, the **"WORKS"** mentioned and described above.

NOTARY
B. SURYANARAYANA
ONGOLE TOWN
Regd. No: 163/09
Prakasam District (A.P.)

ATTESTED

B. SURYANARAYANA
Advocate Notary
Regd. No: 163/09
Opp: Municipal Office, 2nd Gate, ONGOLE
Prakasam (Dt.), (A.P.), India.
Cell: 9573909169

17/5/2023

*Continue in 24th page...*

జూన్- 2023

# హన్నాకృప

ఆధ్యాత్మిక మాస పత్రిక



గౌరవ సంపాదకులు :

**కె. సామ్యేల్ రాజేంద్ర**

సంపాదకులు :

**కె. ఇమ్మానియేల్ రాజేంద్ర**



**చందా వివరాలు :**

సంవత్సర చందా రూ. 350/-

పోషక చందా రూ. 1500/-

జీవితచందా రూ. 5000/-



**చిరునామా :**

ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ నెం. 51 , క్లౌపేట, 6వలైను

ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా

సెల్ : 9440217726



**బ్యాంక్ అకౌంట్ వివరాలు :**

A/c Name: **K. Emmanial Rajendra**

A/c No.: **10957294340**

Bank: SBI Main Branch, Ongole

IFSC Code : SBIN0000890


## విషయసూచిక



| | | |
|---|---|---|
| సంపాదకీయం | ఎడిటర్ | 03 |
| జప్పత్తునేహు | కొడవటికంటి | 04 |
| హృదయస్పందన | కె.ఇ. రాజేంద్ర | 07 |
| నా చిత్తానుసారుడు | కొడవటికంటి | 08 |
| తబితా | హన్నాకృప డెస్క్ | 10 |
| లోకమును ప్రేమించవద్దు | హన్నాకృప డెస్క్ | 11 |
| విశ్వము | హన్నాకృప డెస్క్ | 12 |
| కుమారుని సమర్పణ | సాక్ష్యము | 13 |
| గాలము | చిన్నపిల్లల పేజి | 16 |
| కృపాదానం | కొడవటికంటి | 18 |
| కలిగినవాటితో... | కె.ఇ. రాజేంద్ర | 20 |
| దేవుడు - సిరి | హన్నాకృప డెస్క్ | 21 |
| విరిగినలిగిన.... | కె.ఇ. రాజేంద్ర | 22 |
| పరిశుద్ధగ్రంథపరిశోధనా పట్టిక-11 | | 23 |





సీరియల్ నంబరు

# సంపాదకీయం.....



హన్నాకృప పాఠకులకు ప్రభువు నామమున వందనములు.

ఇప్పటి వరకు 'హన్నాకృప'ను, అలాగే రచయితగా నేను వ్రాసిన పుస్తకాలను విశేషముగా ఆదరిస్తున్నందుకు మీకు నా కృతజ్ఞతలు. 1999లో నా కుమారుడు ప్రారంభించిన 'నిత్యజీవజలము' మాసపత్రికకు పోస్టల్ రాయితీ లేనందువలన 2003లో 'హన్నాకృప'గా పేరు మార్చి, ఇప్పటి వరకు అనగా 20 సంవత్సరాలు నడిపించాను. ఇప్పుడు నా వయస్సు 83 సంవత్సరాలు. ఇప్పటికే 'హన్నాకృప' పత్రిక బాధ్యతలను నా రెండవ కుమారుడైన ఇమ్మానియేలు రాజేంద్రకు అప్పగించియున్నాను. గత సంవత్సరము నుండి పత్రిక బాధ్యతలను సక్రమముగా నిర్వహిస్తూ, ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ పత్రిక ఆగకుండా సమర్థవంతముగా నడిపిస్తున్నందుకు నా కుమారుడు ఇమ్మానుయేలు రాజేంద్రకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అలాగే నేను వ్రాసిన నా పుస్తకములు అన్నిటి మీద కాపీరైట్ హక్కులను, పుస్తకములు ముద్రించుటకు, అమ్ముటకు నా కుమారుడైన ఇమ్మానుయేలు రాజేంద్రకు సంపూర్ణముగా అప్పగిస్తున్నాను. నేను వ్రాసిన పుస్తకాలు కావలసిన వారు నా కుమారుడిని సంప్రదించవలసినగా కోరుచున్నాను.

పత్రిక ముద్రించడం ఎంతో వ్యయప్రయాసలతో కూడుకొనినదైనప్పటికీ, కేవలం దేవుని మీద ఆధారపడి నడిపిస్తున్నాము. అయినప్పటికీ పాఠకుల భాగస్వామ్యము ఎంతో అవసరం . కాబట్టి ఈ మా సాహిత్య పరిచర్యలో మీరు సహకరిస్తారని కోరుతున్నాను. దయచేసి చందా కట్టని వాళ్ళు, మీ సంవత్సర చందా కట్టి పత్రిక అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరుచున్నాను. మీరు ఫోన్‌పే ద్వారా చందా పంపాలనుకుంటే పత్రికలో 5వ పేజీలో ముద్రించబడిన క్యూఆర్ కోడుని ఫోన్‌పే ద్వారా స్కాన్ చేసి పంపవచ్చును. మీరు ఫోన్‌పే ద్వారా చందా కట్టినట్లయితే దయచేసి మాకు 9440217726 నంబర్‌కి ఫోన్ చేసి చెప్పండి లేదా మీ పేరు, పత్రిక అడ్రస్ లేబుల్ మీద మీ సీరియల్ నంబర్, ట్రాన్స్‌ఫర్ చేసిన మొత్తం SMS చెయ్యండి. దేవుడు మిమ్మును సదాకాలము దీవించును గాక! ఆమెన్!

–కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర

**K. Emmanial Rajendra, SBI Main Branch, Ongole**
**A/c No. 10957294340**

# జప్నత్పనేహు

(యోసేపు జీవితచరిత్ర)

– కొడవటికంటి

"మా తాతగారి తండ్రి అయిన అబ్రాహాముగారు ఊరు పట్టణం నుండి కనాను వచ్చిన క్రొత్తలో కనానులో కరువు వచ్చింది. పశువులకు, మనుష్యులకు ఆహారం లేకపోయి నందువల్ల ఆయన తన పశువులతో పనివారితో వచ్చి ఐగుప్తులో కొంతకాలం నివసించాడట. ఇక్కడనే చాలాకాలం ఉండి చాలా ఆస్థి సంపాదించాడు. ఆయన ఈ దేశాన్ని మనిఫ్రా అని అనేవాడు. అంటే పిరమిడ్ల పట్టణం" అని చెప్తూ యోసేపు కునుకు తీయటం చూసి, వియాన్ ఒంటె దిగి నడవటం ప్రారంభించాడు. స్థలం దొరికినందున కూర్చున్నట్లుగానే ఒంటె సవారీలోనే నిద్రపోయాడు యోసేపు. వియాన్ ఒంటెల ప్రక్కన నడుస్తున్నాడు. దాదాపు యజమానులందరూ కూర్చునే నిద్రపోతున్నారు. బానిసలు ఒంటెల వెంబడి నడుస్తుంటే, పనివారు ఆయుధాలు ధరించి అప్రమత్తంగా ఎవరికి నిర్దేశించబడిన విధంగా వారు ప్రయాణం చేస్తున్నారు. వియాన్ ఆలోచిస్తూ నడుస్తున్నాడు. ఎవరితోను మాట్లాడాలనిపించటం లేదు. యోసేపు తనకు పరిచయమైన తర్వాత తన ఆలోచనా సరళిలో మార్పు వచ్చింది. మరుగున పడి మాసిపోయిన అద్దాన్ని శుభ్రంగా తుడిచి, ముఖం చూసుకున్నట్లుగా దేవుని గురించి... అయినా యోసేపు మాట్లాడినదంతా యదార్థమైనదే! అయితే యోసేపు మరుగైనవాటిని విడమర్చి చెప్పాడు. అంటే యోసేపు 'జప్నత్ప నేహు' అన్న మాట అనుకొని తనలో తాను నవ్వుకున్నాడు.

నాల్గవ జాము మొదట్లోనే ఇసుక ప్రదేశం పోయి గట్టి నేలమీద నడక ప్రారంభమైంది. యోసేపుకు మెళకువ వచ్చింది. ఎడారి దాటినందున వియాన్‌తో పాటు నడక సాగించాడు. క్రొత్త దేశంలో అడుగుపెట్టాడు. అక్కడి భాష ఒక్క అక్షరమైనా తెలీదు. తన తాత ఇస్సాకు రోజులలో కరువు వస్తే ఆయన తండ్రి లాగానే ఐగుప్తు వెళ్ళాలని అనుకున్నాడు. ఇస్సాకు తాత ఐగుప్తు ప్రయాణమైనప్పుడు కొన్ని పశవులను హెబ్రోనులో వదలి అక్కడ తన కుమారు లిద్దరిని, వారికి తోడుగా కొంతమంది పనివారిని ఉంచి బయలుదేరి గెరారులో ఉన్న ఫిలిష్తీయుల రాజైన అబీమెలెకు నొద్దకు వెళ్ళాడు. అక్కడ యెహోవా ఇస్సాకు తాతకు ప్రత్యక్షమై 'నీవు ఐగుప్తు దేశమునకు వెళ్ళవద్దు. నేను నీతో చెప్పు దేశమందు నివసించుము. ఈ దేశమందు పరవాసివై యుండుము. నేను నీకు తోడైయుండి నిన్ను ఆశీర్వదించెదను. ఎందుకంటే నీకును నీ సంతానమునకును ఈ దేశములన్నియు ఇచ్చి నీ తండ్రియైన అబ్రాహాముతో నేను చేసిన ప్రమాణమును నెరవేర్చి, ఆకాశ నక్షత్రములవలె నీ సంతానమును విస్తరింపజేసి ఈ దేశములన్నియూ నీ సంతానమునకు ఇచ్చెదను' అని చెప్పాడు. ఆయన ఐగుప్తుకు వెళ్ళకుండా గెరారులోనే నివసించి కొన్ని కష్టాలు పడ్డారు. దేవుని కొరకు చాలా ఓర్చుకున్నాడు. అయితే ఆయన విరోధులు ఆయన ఓర్పును చూచి, భయపడి, ఆయనతో సమాధానపడి స్నేహితులయ్యారు.

మరి ఇస్సాకు తాత సంతానమునకు ఈ కనాను దేశములోని రాజ్యములన్నిటిని ఇస్తానని వాగ్దానము చేసిన దేవుడు– అదే దేశములో ఇస్సాకు తాత సంతానమైన నన్ను ఎందుకు ఐగుప్తు దేశానికి అమ్మకానికి తరలిస్తున్నాడు? తన తండ్రి యొద్ద నుండి తను బయలుదేరిన నాటినుండి నేటివరకు దాదాపు నెలరోజులుగా జరిగిన సంఘటనలన్నింటిని చూస్తుంటే – తను మరణం నుండి తప్పించబడటం, తను ఎన్నడూ చూడని ప్రదేశాలను చూడడం, ఆత్మీయుల సహవాసం, యజమాని యొక్క దయ... వీటన్నిటిని చూస్తుంటే దేవుడు తనకు ఏమీ అన్యాయం

చెయ్యలేదు కదా! తనను ప్రేమించి బ్రతికించి కొంతకాలం తండ్రికి ఎడబాటు కల్గించాడు. ఈ ఎడబాటు వలన తన యొక్క బలహీనతలు తను గ్రహించగలడు. లోకం ఎంత కష్టతరమైనదో, తోటి మనుష్యుల సహవాసంలో ఉండే ఆనందం, కష్టం కూడా అనుభవంలోకి వచ్చాయి. ఏది ఏమైనా బేతేలు దేవుని యొక్క సహవాసం! అది విడనాడ కూడదు. ఏ పరిస్థితిలోనైనా ఆయనకు వ్యతిరేకంగా జీవించ కూడదు. ఆ దేవున్ని తను యధార్థంగా ఎరుగకపోయినా ఆయన ఉచిత కృపతో తనను ఆవరించియుంటే, ఇప్పుడు అనుభవపూర్వకముగా ఆయనను ఎరిగిన తర్వాత ఇక ఆయనకు ఎలా దూరంగా కాగలడు?

ఇంతలో తెల్లవారుతుంది. కొంచెం కొంచెం సూర్యుని వెలుతురు ఆ నల్లభూమి మీద పడుతుంటే దూరంగా పడమర తట్టున చాలా దూరంలో కొండలు కనిపించాయి. ఒంటెలన్నీ వరుసగా ఆగుతున్నాయి. ఇక్కడ కనీసం నాలుగు రోజులైనా విశ్రాంతి దొరుకుతుందా? ఇప్పుడు ఐగుప్తు పొలిమేర్లలో ఉన్నందున దొంగల భయం లేదు. పని వాళ్ళంతా ఆయుధాలు విప్పదీసి విశ్రాంతిగా కూర్చున్నారు. అక్కడ ఉన్న ఒక కాలువ ఒడ్డున పెద్ద పెద్ద వృక్షాల క్రింద ఒంటెల సామాను దించుతున్నారు. యోసేపు, వియాన్ ఈ పనుల్లో పూర్తిగా మునిగిపోయారు. ఒక గంటలో అంతా సిద్ధమైంది. డేరాలు బిగించారు. విశాలంగా, హాయిగా ఉంది. అందరి ముఖాలు విశ్రాంతిగా కనబడుతున్నాయి అన్ని అపాయాలు దాటి గమ్యం చేరినందుకు. ఒక్క ఒంటె అయినా, పనివాళ్ళలోనైనా, బానిసలలోనైనా, ఒక్కరు కూడా అస్వస్థులు కాలేదు. ఏ దొంగల బాధా కలుగలేదు. నీళ్ళు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ ఏ బానిస కూడా పారిపోడు. ఎందుకంటే అన్ని దేశలలో కంటే ఐగుప్తులో బానిసలకు కష్టం తక్కువ. ఐగుప్తు నుండి బానిసలు అప్పుడప్పుడు పారిపోతారు. కానీ పారిపోయిన బానిస పొరపాటున ఐగుప్తు రాడు. ఎందుకంటే అలాంటి వారిని ఈ దేశంలో కఠినంగా శిక్షిస్తారు. వాళ్ళు వాళ్ళ పనులు పూర్తి చేసుకొని ఒక్కొక్క యజమాని దగ్గర ఒక్కొక్క బానిస ఉండి మిగిలిన వాళ్ళందరూ ఆ కాలువలో స్నానానికి వెళ్ళారు. వియాన్, యోసేపు వారి – యజమాని యూషును వద్దకు వెళ్ళి వంగి నమస్కారం చేశారు. యూషును చాలా ఉల్లాసంగా ఉన్నాడు. ఆయన పరుపు మీద కూర్చుని హుక్కా పీలుస్తున్నాడు. కూర్చోమని సైగచేశాడు. యూషునుకి దూరంగా ఇద్దరు ప్రక్కప్రక్కన కూర్చున్నారు. యోసేపును చూస్తూ "ప్రయాణం బాగుందా?" అని అన్నాడు. యోసేపు ఏమి మాట్లాడలేదు. యూషును ఏదో చెప్తున్నాడన్న సంగతి మాత్రం అర్థమయింది. "ఇక్కడే నాలుగురోజులు విశ్రాంతి తీసుకున్న తర్వాత మనం ముగ్గురం మెంఫిస్ వెళ్తాము. గోషేనులో ఈ నాలుగురోజులు ఒంటెలకు కావలసినంత మేత దొరుకుతుంది. అందరి వ్యాపార వస్తువులు బిర్కాట్ బిల్లాలో అద్దె ఇంట్లో పెట్టి, మెంఫిస్ వెళ్ళి, ధరలు ప్రస్తుతం ఏ ప్రదేశంలో ఎక్కువ పలుకుతున్నాయో విచారించి, తర్వాత సరుకు అక్కడ అమ్మకానికి పెడదాము. మనం పట్టణంలోకి బయలుదేరేటప్పుడు నీవు కొన్న క్రొత్త దుస్తులు వేసుకొని తలకు నూనె రాసుకొని బయలుదేరు" అని ఆయన నిశ్చితంగా వెనక్కు వాలాడు.

యోసేపు, వియాన్‌లు లేచి నమస్కారం చేసుకుంటూ బయటకు వస్తుంటే పడమర దిక్కుగా దూరంగా పెద్ద కొండ ఒకటి, చిన్న కొండలు కొన్ని యోసేపు దృష్టినాకర్షించాయి. అవి ఏమైయుంటాయి? మసక మసకగా కనిపిస్తున్నాయి. కాబట్టి చాలాదూరంలో ఉండి ఉండాలి. అంత దూరంలో ఉన్నా కనిపిస్తున్నాయి, కాబట్టి చాలా ఎత్తైనవి అనుకున్నాడు. వియాన్, యోసేపులు వారి గుడారం దగ్గరకు వచ్చారు. అది బానిసల కొరకు వేసిన గుడారానికి తూర్పుగా వేయ బడింది. బానిసలను దాటి వెళ్తుంటే షేతార్ యోసేపును చూచి లేచి నిలబడి క్రిందదాక వంగి నమస్కారం చేస్తుంటే యోసేపుకి ఏమీ అర్థం కాలేదు. యజమానికి తప్పితే బానిసలు ఎవ్వరికీ నేలవరకు వంగి నమస్కారాలు చెయ్యరు. కాని షేతార్ – షేతార్‌ను యూషున్ చాలా సంవత్సరాల క్రితం కొనుక్కున్నాడు. చాలా వృద్ధుడైపోయాడు. ఇలా ఎందుకు చేశాడు? షేతార్ యోసేపును అలానే చూస్తూ

ఏమి మాట్లాడకుండా తల వంచుకుంటే, వియాన్ యోసేపును కదిలిస్తూ ముందుకు నడిచాడు. యోసేపు కూడా ఆలోచించుకుంటూ డేరా వైపు నడిచాడు. డేరా లోపలికి వచ్చిన తర్వాత వియాన్‌ని అడిగాడు – “ఆ ముసలాయన ఎవరు?” అని. “ఇంతకుముందు నేను నీకు చెప్పాను చూడు, మన బానిసలలో ఒక ముసలాయన ముఖం చూసి భవిష్యత్తు చెప్తాడని గుర్తుందా?” అని అంటుంటే... షేతార్ లోపలికి వచ్చి వంగి ఇద్దరికీ నమస్కారం చేశాడు. వియాన్ అతన్ని కూర్చోమన్నాడు. కాని షేతార్ అలానే నిలబడి “అయ్యా! నేను చాలా ముఖాలు చదివాను. నాకు చాలా అనుభవం ఉంది. అయ్యగారి ముఖం రాజయోగం కలిగినది అందువల్లనే అయ్యగారి ముఖం చూడగానే నాకు తెలియకుండానే నేను సాగిలపడ్డాను క్షమించండి” అని చెప్పి బయటకు వెళ్ళిపోయాడు. యోసేపు ఆలోచించటం లేదు. అవన్నీ తనకు తెలియని విషయాలు. తన జీవితంలో ఇంత జరిగిన తర్వాత ఇక ఏం జరిగినా ఆ దేవునిపై భారంవేసి ఉన్నాడు.

యోసేపు గుడారం వెలుపలికి వచ్చాడు. దూరంగా తాము ఇంతకుముందు ప్రయాణం చేసిన మార్గానికి క్రిందుగా దక్షిణం వైపునుండి పెద్ద ఒంటెల సమూహం వస్తుంది. చాలాదూరంలో నుండి వస్తున్నట్లుగా కన్పించాయి చాలా పెద్ద గుంపే. వియాన్ బయటకు వస్తూనే దూరంగా ఆకాశంలో ఎగురుతున్న ఇసుక ధూళి చూసి “ఎదోమీయులు!” అని లోపలకు వెళ్తూ “రాత్రంతా నడచి, నడచి కాళ్ళు నొప్పులు పుడుతున్నాయి. నువ్వు హాయిగా ఒంటె మీద నిద్రపోయావు” అంటూ పరుపుపై వాలాడు. యోసేపు వియాన్ పరుపు ప్రక్కగా తన పరుపు వేసుకొని దిండుమీద ఆనుకొని కూర్చున్నాడు. యోసేపు కూర్చున్న తీరు, తీవి – వీపుకు దిండు ఆనించి చేతులు కాలుపై ఒకటి చాపి కూర్చున్న తీరు చూసి వియాన్ ఆలోచిస్తున్నాడు “ఏమిటి చిన్నప్పుడు చాలా గారాబంగా పెరిగావు కదూ!” అడిగాడు వియాన్. “నీకెలా తెలుసు?” అన్నాడు యోసేపు. నీ మాట తీరు, ప్రవర్తన చూసి చెబుతున్నాను. చిన్నప్పుడు నువ్వు ఎక్కువగా ఆడపిల్లలతో స్నేహం చేసేవాడివి కదూ!” అడిగాడు వియాన్. “లేదే! అసలు ఆడపిల్లల సహవాసమే చెయ్యలేదు. నేను ఎక్కువగా మా అన్నలతో తిరిగేవాడిని, మా అమ్మ దగ్గర నాకు ఎక్కువ మాలిమి. వివాహమైన తర్వాత చాలాకాలం మా అమ్మకి పిల్లలు లేరు. మా తండ్రికి నలుగురు భార్యలు, అయితే మా అమ్మంటేనే ఎక్కువ ప్రేమ. ఏదేమైనా పిల్లలు కలుగకపోవటం ఆమెకు దుఃఖ కారణ మయింది. తన బదులు తన కొరకు బిడ్డలను కనమని తన దాసిని పెనిమిటికి ఇచ్చింది. ఎలాగైతేనేమి పదకొండు మంది సంతానం తర్వాత నేను పుట్టాను. మరలా నా తర్వాత పదిహేను సం॥రాలకు తమ్ముడు బెన్యామీనుని ప్రసవించి మా అమ్మ చనిపోయింది. అప్పటినుండి నన్ను మా తండ్రి, తాత చాలా గారాబంగా పెంచారు. లెక్కలేనంత మంది పనివారి మధ్యలో పెరిగాను. **(సశేషం)**


**ఫోన్‌పే ద్వారా లేదా గూగుల్ పే ద్వారా**
**చందా పంపించాలంటే**
**ఈ క్రింది క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి**

Scan & Pay Using PhonePe App

Emmanial Rajendra



# 'హృదయ స్పందన'



మన గుండె నిరంతరం ఎలా కొట్టుకుంటూ ఉంటుందో, మన హృదయం కూడా అలానే ప్రతి విషయంలో స్పందిస్తూనే ఉంటుంది. హృదయం అనగానే చాలామంది గుండె చూపిస్తారు. నిజానికి గుండె వేరు, హృదయం వేరు. హృదయం అంటే మన ఆలోచనే. మన ఆలోచనని ఎదుటివారికి చూపించలేము కాబట్టి గుండెని చూపిస్తారు. అందుకే హృదయానికి గుండె ఆకారాన్ని పెట్టారు. మనుష్యులకి అర్థమవ్వాలనేమో దేవుడు కూడా *'రాతి గుండె మీలో నుండి తీసివేసి మాంసపు గుండెను మీకిచ్చెదను' (యెహె. 36:26)* అని మనుష్యుల హృదయం గురించి చెప్పాడు. మన శరీరానికి గుండె ఎలాగో, ఆత్మకి హృదయం అలాంటిది. మన గుండెకి జబ్బు చేస్తే శరీరం ఎలా బలహీనపడుతుందో, మన హృదయం చెడిపోతే ఆత్మ కూడా బలహీనమవుతుంది. మన శరీరంలో ప్రవహించే చెడు రక్తాన్ని గుండె ఎలా శుద్ధిచేసి మంచి రక్తంగా మారుస్తుందో, మన హృదయంలో పుట్టే చెడు ఆలోచనలను గురించి మన ఆత్మ మనల్ని హెచ్చరిస్తుంది. దానినే 'మనస్సాక్షి' అంటాము. ఈ మనస్సాక్షి అనేది మనకు ధర్మశాస్త్రము లాంటిదని రోమా 2:11-16లో వ్రాయబడిన ప్రకారం మనం చేసే చెడు క్రియలనుబట్టి మన మనస్సాక్షి మన హృదయాన్ని గద్దిస్తుంటుంది. మన కళ్ళకు కనబడేదానినిబట్టి, మన చెవులకు వినబడే దానినిబట్టి మన హృదయం తప్పనిసరిగా మంచిగానో, చెడుగానో స్పందిస్తుంది. మన హృదయస్పందనని మనం బయటకు తెలియచేయకుండా ఉండగల మేమోగాని, హృదయాన్ని స్పందించకుండా మాత్రం చేయలేము. దేవుడు మన హృదయాన్ని చూస్తాడనేది ఈ స్పందన విషయంలోనే. మన పొరుగు వాని విషయంలో మన హృదయం ఎలా స్పందిస్తుంది అనేదాన్నిబట్టి దేవునితో మన సంబంధం ఉంటుంది. లాజరు ధనవంతుడు సన్నివేశంలో తన పొరుగువాడైన లాజరుపట్ల ధనవంతుని హృదయం ఎలా స్పందించిందో, దానినిబట్టి అతనికి తీర్పు తీర్చబడింది. అతని ఇంటి వాకిట పడియున్న లాజరుపట్ల జాలి, దయ చూపని అతని హృదయ స్పందన ధనవంతుడు నరకంలో అల్లాడటానికి కారణమయ్యింది. మంచి సమరయుని సంఘటనలో దొంగలచేత చిక్కి, కొట్టబడి, కొనప్రాణముతో త్రోవ ప్రక్కన పడియున్న వానిని యాజకుడు, లేవీయుడు, సమరయుడు చూచినప్పుడు వారి హృదయం ఎలా స్పందించిందో మనకు తెలుసు. నిన్నువలె నీ పొరుగు వాని ప్రేమించు అన్న ఆజ్ఞను పాటించాల్సిన ధనవంతులైన యాజకుడు, లేవీయుడు ఆపదలో ఉన్న వానిని చూచినప్పుడు వారి హృదయంలో జాలి, దయ అనే స్పందన కలుగలేదు. సమరయుడు పేదవాడైనప్పటికీ ఆపదలో ఉన్న వానిని చూచి వానికి జాలి కలిగింది. అతని హృదయం స్పందించిన దానిని బట్టి అతను ఒక్కక్షణం కూడా ఆలోచించకుండా అతన్ని కాపాడాడు. ఇలాంటి హృదయ స్పందనే దేవుడు మన నుండి కోరుకొనేది. చర్చీకి వెళ్ళే, బైబిలు చదివే, ప్రార్థన చేసే హృదయ స్పందన మనకు ఉండి, పొరుగు వానిని ఆపదలో ఆదుకొనే హృదయ స్పందన లేకపోతే దేవునిపట్ల మనకున్న హృదయ స్పందన అబద్ధం అవుతుంది. దేవునిపట్ల మన హృదయ స్పందన దేవున్ని ప్రేమించేదిగా కాక, స్వార్థంతో కూడినది అవుతుంది. *'ఎవడైనను-నేను దేవుని ప్రేమించుచున్నానని చెప్పి, తన సహోదరుని ద్వేషించిన యెడల అతడు అబద్ధికుడగును; తాను చూచిన తన సహోదరుని ప్రేమింపని వాడు తాను చూడని దేవుని ప్రేమింపలేడు' (1యోహాను 4:20).* మరి మీ పొరుగువారిపట్ల మీ **'హృదయ స్పందన'** ఎలా ఉంది?


**ఫోన్‌పే లేదా గూగుల్ పే ద్వారా పత్రిక చందా పంపవలసిన ఫోన్ నంబరు**

**9 4 4 0 2 1 7 7 2 6**

సీరియల్

# నా చిత్తానుసారుడు

**– కొడవటికంటి**

**(దావీదు జీవిత చరిత్ర)**

కొద్దిసేపు ఆసనం మీద కూర్చుని తల పైకెత్తి అబ్నేరును చూసినప్పుడు సౌలు రాజు బహు కోపంగా ఉన్నట్లు అబ్నేరు గ్రహించాడు. "వారు దావీదునకు పదివేలకొలది అనియు, నాకు వేలకొలది అనియు కీర్తనలు పాడిరే" అన్నప్పుడు అబ్నేరుకు అర్ధమైంది. ఈ విషయం రాజు ఇంత తీవ్రంగా తీసుకొంటాడని తాను అనుకొనలేదు. "రాజ్యం తప్ప మరి ఏమి అతడు తీసికొనగలడు?" అని లేచి లోనికి వెళ్ళి పోయాడు. అబ్నేరు అలా చూస్తూ ఉండిపోయాడు.

ఉదయాన్నే షెలహు దావీదు గదికి వచ్చాడు. రాజుకి ఆరోగ్యం సరిగా లేదని ఆయన ఇంటిలో అసహ నంగా కూర్చుండి ఆలోచిస్తున్నాడని, వెంటనే రావలసినదిగా చెప్పాడు. దావీదు వెంటనే వీణ తీసుకొని బయలుదేరాడు. సౌలు కూర్చుండి ఏదో గొణుక్కొంటున్నాడు. కొంచెంసేపు ప్రార్థిస్తున్నట్లుగా, మరికొంచెంసేపు దేవుని స్తుతిస్తున్నట్లుగా కనిపించాడు. దావీదు వీణని ఒడిపై పెట్టుకొని సౌలునకు ఎదురుగా ఉన్న గోడని ఆనుకొని కూర్చుని వీణ శృతి చేస్తుంటే సౌలు తల ఎత్తి చూసినప్పుడు అతని ముఖం దురాత్మచేత పీడించబడుతున్నట్లు వికారంగా కనబడింది. "ఆపత్కాలమందు యెహోవా నీకుత్తరమిచ్చును గాక. యాకోబు దేవుని నామము నిన్ను ఉద్ధరించునుగాక" అని రాగం మొదలుపెట్టాడు. సౌలు నేలమీద నుండి లేచి కొంచెం సేదదీరినట్లుగా దావీదునకు ఎదురుగా ఉన్న గోడ దగ్గర ఆసనం మీద కూర్చుని ఎడమ చేయి గడ్డం క్రింద ఉంచి కొంచెంసేపు కండ్లు తెరచి మూస్తూ తల ఆడిస్తున్నాడు. "పరిశుద్ధ స్థలములో నుండి ఆయన నీకు సహాయము చేయునుగాక, సీయోనులో నుండి నిన్ను ఆదుకొనును గాక" అని పాడుతూ సౌలువైపు చూచాడు. ఇప్పుడు సౌలు కుడిచేత ఈటె పట్టుకొని వీణ వాయిద్య మునకు అనుగుణముగా కదిలిస్తున్నాడు. దావీదుకు అది చాలా అసహజంగా తోచింది. తల వంచుకొని వీణ వాయిస్తూనే ఒక కంట సౌలును చూస్తున్నాడు. "ఆయన నైవేద్యము...." అంటూనే వీణని ప్రక్కకు నెట్టివేసి తను ఎడమ ప్రక్కకు జరిగి పోయాడు. సౌలు విసరిన ఈటే గోడలో గ్రుచ్చుకుంది. సౌలు వైపు మరలా చూసేటంతలో తాను కుడివైపుకు జరిగాడు. రెండవ ఈటె గోడలో గుచ్చుకొన్నది. సౌలు లేచి నిలబడి దావీదును ఒకసారి చూసి గబగబ తన గదిలోనికి వెళ్ళిపోయాడు. అప్పుడే లోనికి ప్రవేశిస్తున్న యోనాతాను పరుగున వచ్చి దావీదును పైకి లేపాడు. కొంచెంసేపు ఎవరూ ఏమి మాట్లాడలేదు. దావీదు వీణ తీసుకొని తన గదిలోనికి వెళ్ళిపోయాడు. యోనాతాను తన తండ్రి దగ్గరకు వెళ్ళాడు. ఒక అరగంట తండ్రితో మాట్లాడిన తర్వాత మరలా దావీదు గదికి వచ్చాడు.

యోనాతాను షెలహుని సమీపించి దావీదునకు సహస్రాధిపతి దుస్తులు తయారు చేయించి మిగిలిన లాంఛనాలు పూర్తి చేయమన్నాడు. ఇప్పుడు దావీదు బస రాజగృహము నుండి వేరుగా కట్టిన గృహములోనికి మార్చబడినది. అతనికి ప్రత్యేకంగా నౌకరులు ఏర్పాటు చేయబడ్డారు. భోజనము రాజుగారి బల్లవద్దనే. చిన్ననాటి నుండి తన పనివారి దగ్గర, ఏడుగురు అన్నల దగ్గర, చిన్నవానిగాను తల్లిదండ్రుల దగ్గర ప్రేమ మాత్రమే తెలిసిన దావీదు ఇప్పుడు సహస్రాధిపతియైనను తన ధోరణిలో ఏ మార్పు రాలేదు. అందరితోను అతి సహజంగా మాట్లాడే వాడు. చూచే వారికి యోనాతాను, దావీదు శరీరాలు వేరైనా వీరిద్దరి గుణాలు ఒక్కటిగానే అనిపించాయి. తన మాటలలో ఎల్లప్పుడు దేవుని జ్ఞాపకం చేసికొనే దావీదును చూసిన ప్పుడల్లా సౌలు భయపడుతుండేవాడు. ఇశ్రాయేలీయులు

ఏ గ్రామము నుండి గిబియా వచ్చినా దావీదును చూచి మాట్లాడి వెళ్ళేవారు. ప్రజలు దావీదును అమితంగా ప్రేమించటం సౌలుకు తీరని వేదన అయిపోయింది. ఈ వేదన నుండి తాను విడుదల పొందాలంటే దావీదు మరణించాలి. దావీదును అంతం చెయ్యటానికి తాను చేసిన పనులన్ని తప్పిపోయినవి. పది యుద్ధములు చేసినవాడు. ఏదో ఒక యుద్ధములో తప్పక మరణిస్తాడు. తన చెయ్యివాని మీద పడకూడదు. ఫిలిష్తీయుల చెయ్యి వానిమీద పడునుగాక అనుకొన్నాడు.

ఒక రోజు సౌలు దావీదును తన దగ్గరకు పిలిపించాడు. "దావీదు, ప్రజలందరిలో వాడుక ఉన్న మాట ప్రకారం గొల్యాతును చంపినవానికి నా కుమార్తెను ఇస్తానన్న విధంగా నా పెద్ద కుమార్తె మేరబును నీకిచ్చి పెండ్లిచేస్తాను. నీవు నా పట్ల యుద్ధ శాలివైయుండి యెహోవా యుద్ధములను జరిగింపవలెను" అన్నాడు. దావీదు గుండె దడదడ కొట్టుకొన్నది. పెద్దదైన మేరబును తాను ఆ ఉద్దేశంతో చూడలేదు. నిజంగా సౌలు మేరబును తనకిస్తే వద్దనటానికి తనకు ధైర్యం లేదు. మీకాలును వివాహమునకు అడిగే ధైర్యం లేదు. అసలు సౌలు రాజు కూడా మీకాలు ఇష్టం లేకుండా ఆమె విషయం ఏ నిర్ణయం తీసుకొనలేదు. మీకాలు మనస్తత్త్వం అటువంటిది. ఇప్పుడు ఈ సమస్య సంతోషకరమైనదికాదు. అంతేకాక మెహోలతీయుడైన అద్రీయేలు మేరబుతో చనువుగా ఉండటం తాను గమనించాడు. సౌలు భార్యయైన అహీనోయమునకు అతను దగ్గర బంధువు. ఆమె అభిప్రాయం కూడా అద్రీయేలుకి మేరబును ఇవ్వాలని ఉన్నది. రాజునకు అల్లుడునగుటకు నేనెంతటి వాడను? నా స్థితియైనను. ఇశ్రాయేలులో నా తండ్రి కుటుంబమైనను ఏపాటిది? అని నిదానంగా బయటకు వచ్చాడు. సౌలు దగ్గర నుండి సభాస్థలి ద్వారా బయటకు వచ్చేటప్పుడు తన వెనకాలే వస్తున్న మీకాలును చూచాడు. ఆమె ముఖం కళాహీనంగా కనబడింది. ఆ పూల చెట్ల వద్ద ఆగాడు. మీకాలుతో ఇటువంటి సన్నివేశం తాను ఊహించలేదు. అసలు ఒంటరితనం దొరకటమే అసాధ్యం. "ఈ విధంగా మీతో మాట్లాడాలని ఎన్నిసార్లో ఊహించుకొన్నాను. కాని ఆ సమయం వచ్చేటప్పటికి నా కల కరిగిపోయింది" అంది ఇలా అంటున్నప్పుడు ఆమె గొంతు కొద్దిగా ఒణికినట్లున్నది. ఏనాడు చింత, విచారం తెలియని మీకాలు ఇప్పుడు ఇంత లోతైన ఆలోచనలను తన హృదయం అడుగునుండి వెలుపలికి తీస్తుంటే ఆమెకే అది కొత్తగా ఉన్నది. అంతకుముందే దావీదు ఆమెకు అతి సమీపంగా వచ్చాడు. "మీకాలు నాకు తెలిసిన, నేనెరిగిన, నేను పూజించే ఇశ్రాయేలు కన్యవి నీవు మాత్రమే. నేను దేవుని ఎన్నడూ ఏమి కోరలేదు. నిన్ను నాకిమ్మని కూడా ఆయనను అడగలేదు. నేనడగకపోయినా, నా హృదయ వాంఛ ఆయన తీర్చునన్న నమ్మిక నాకు వున్నది. నాలో నువ్వు ఏనాడో ప్రవేశించావు. నిన్ను పోనివ్వను" అని గబగబ వెళ్ళిపోయాడు. మీకాలు మరలా ఈ లోకంలోనికి రావడానికి చాలా సమయం పట్టింది. తర్వాత ఆమె నేల మీద నడుస్తున్నట్లు అనిపించలేదు. దావీదు ఎంత అందగాడో, అంత చతురుడు, సాహసి. ఇన్ని ఉన్నా దేవుని భయమెక్కువ. తన ఆలోచనలలో దేవుని ప్రసక్తిలేని ఆలోచన దావీదులో లేనేలేదు అనుకుంది. ఆఖరుగా దావీదు చెప్పిన మాట తలచుకొనే కొలది తాను దావీదు భార్య అనే నమ్మకం ఎక్కువ అవుతుంది.

అప్పటి నుండి దావీదుకు ఏదో విధంగా ఎదురు పడుతూ పలకరింపుగా చూసేది. చుట్టూ ఎవరు లేకపోతే హృదయపూర్వకంగా నవ్వేది. అక్క దగ్గర అమ్మదగ్గర మాట్లాడేటప్పుడు తనకు తెలియకుండానే దావీదు పేరు బయట పెట్టేది. ఎప్పటికప్పుడు దావీదు అడుగుజాడలు కనిపెడుతుండేది. తన చెలికత్తె ద్వారా అతనికి ఎన్నోసార్లు ఏదో ఒక పని పురమాయించి తన దగ్గరకు పిలిపించుకొని మాట్లాడేది. ఆమె తల్లి అహీనోయము ఈ సంగతులన్ని గమనిస్తున్న సంగతి మీకాలుకు తెలియదు. అహీనోయము తన పెనిమిటితో మేరబును అద్రియేలునకు ఇచ్చి పెండ్లిచేయమని అడిగింది.

**(సశేషం)**

స్త్రీల విభాగం

# తబితా

పరిశుద్ధ గ్రంథములో అపొస్తలుల కార్యములు 9:36లో "మరియు యొప్పేలో తబితా అను ఒక శిష్యురాలు ఉండెను; ఆమెకు భాషాంతరమున దొర్కా అని పేరు. ఆమె సత్క్రియలను ధర్మకార్యములను బహుగా చేసియుండెను" అని వ్రాయబడి యుండెను. ఆమె జీవితములోని కొన్ని ప్రాముఖ్యమైన గుణలక్షణా లను పరిశీలిద్దాం.

**1. ఆమె చురుకైనది :** ఆమెకు భాషాంతరమున దొర్కా అని పేరు. అనగా లేడి అని అర్ధము. లేడి చాలా చురుకైన జంతువు అని అందరికి తెలుసు. అందుకనే ఆమె తల్లి దండ్రులు లేడి అని అర్ధమిచ్చే దొర్కా అని పేరుపెట్టి ఉంటారు. లేడిలాగానే దొర్కా చురుకైనటువంటిది. చురుకుగా ఉండుట గొప్ప భాగ్య మని సామెతలు 12:27లో వ్రాయబడివుంది. ఈ దినాల్లో కొంతమంది ఏ పని పాట చేయకుండా బ్రతకడానికి చురు కుగా ఉంటారు. దొర్కా అయితే దైవకార్యక్రమాల్లో కుటుంబ విషయాల్లో సోమరిగా ఉండకుండా చురుకుదనంగా ఉంది. దేవుని బిడ్డలమైన మనము ఆయన మనకు అప్పగించిన పనిలో చురుకైన వారముగా ఉండాలి. విశ్వాసులకు సోమరితనము ఉండకూడదు. ఎందుకంటే సోమరితనము గాఢనిద్రలో పడవేయును.

**2. ఆమె ధర్మకార్యములు చేసింది:** ఆమె సత్క్రియలను ధర్మకార్యములను బహుగా చేసియుండెను. క్రైస్తవ జీవితంలో విశ్వాసముతో పాటు క్రియలు ఉండాలి. ఎందుకనగా క్రియలు లేని విశ్వాసము మృతము. యాకోబు 2:26, గలతీ.6:10. కాబట్టి మనకు సమయము దొరికిన కొలది అందరి యెడలను మేలు చేయుదము. విశేషముగా విశ్వాస గృహమునకు చేరిన వారి యెడలను మేలు చేయుదము. మనలో విశ్వాసముతో పాటు మంచి క్రియలు లోకానికి కనబడాలి. విధవరాండ్రకు దిక్కులేని వారికి పేదలకు దొర్కా అంగీలు, గుడ్డలు, చొక్కాలు కుట్టి ఇచ్చేది. 'మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోక మందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింప నియ్యుడి' (మత్తయి 5:16). శతాధిపతియైన కొర్నేలి దైవభక్తితో పాటు ప్రజలకు బహు ధర్మము చేయుచు ఎల్లప్పుడు దేవునికి ప్రార్ధన చేయువాడు (అపొ.కా.10:2). మన భక్తి జీవితము విశ్వాసముతో పాటు సాధ్యమైనంత వరకు సంఘము బయట ఉన్న వారికి మేలు చేసేవారముగా ఉండాలి.

గొప్ప శిష్యురాలిగా, చురుకైన స్త్రీగా సత్క్రియలను ధర్మ కార్యములను బహుగా చేసిన ఆమె హఠాత్తుగా చనిపోయింది. శవమును కడిగి మేడగదిలో పెట్టి లుద్దలో ఉన్న పేతురు దగ్గరకు శిష్యులు కబురు పంపారు. పేతురు వెంటనే బయలుదేరి వచ్చాడు. మేడగదిలోనికి ఆయనను తీసికొని వెళ్ళారు. విధవ రాండ్రందరు వచ్చి యేడ్చుచు దొర్కా తమతో కూడా ఉన్నప్పుడు కుట్టిన అంగీలను వస్త్రములను చూపుచు పేతురు ఎదుట నిలిచిరి. పేతురు అందరిని వెలుపలికి పంపి మోకాళ్ళూని ప్రార్ధన చేసి శవము వైపు తిరిగి తబితా లెమ్మనగా అమె కన్నులు తెరచి పేతురును చూచి లేచి కూర్చుంది. అతడామెకు చెయ్యి ఇచ్చి లేవనెత్తి పరిశుద్ధులను విధవరాండ్రను పిలిచి ఆమెను సజీవు రాలిగా వారికి అప్పగించెను. ఇది యొప్పేయందంతట తెలిసి నప్పుడు అనేకులు ప్రభువునందు విశ్వాసముంచిరి. శిష్యురా లుగా, పరిచర్యలో చురుకైన వ్యక్తిగా ధర్మకార్యములు చేసిన దొర్కా పేతురు ప్రార్ధించగానే ఆమె తిరిగి సజీవురాలైంది. మరి కొంత కాలం దొర్కా జీవించాలని దేవుడు ఉద్దేశించాడు. మనము దొర్కా వలె యధార్ధమైన సేవ చేసినప్పుడు దేవుడు మన ఆయుష్కాల మును పొడిగించి బలమైన పాత్రగా మనలను వాడు కుంటాడు. అట్టి కృప పరిశుద్ధాత్ముడు మనకు దయచేయును గాక!

# లోకమును ప్రేమించవద్దు

ఈ లోకంలో పుట్టి, ఈ లోకంలో జీవిస్తూ, ఈ లోకాన్ని, ఈ లోకంలో ఉన్నవాటిని ప్రేమించకుండా ఉండటం ఎలా సాధ్యం? ఈ లోకాన్ని సృష్టించింది దేవుడే కదా! ఈ సృష్టిలోని సమస్తమును మనుష్యుల కోసం చేసిన దేవుడు అందులో భాగమైన లోకాన్ని ప్రేమించవద్దు అని ఎందుకు చెప్తున్నాడు? మనం చెయ్యలేని పనిని, మనకి అసాధ్యమైన పనిని చెయ్య మని దేవుడు ఎప్పుడూ చెప్పడు. అది మనకి అసాధ్యమని అనిపించవచ్చును. చెయ్యడం మనకి ఇష్టం లేకపోతే అది మనకి అసాధ్యంగానే అనిపిస్తుంది. లోకంలో మద్యపానము, సిగరెట్లు తాగటం, వ్యభిచారము, డ్రగ్‌లాంటి చెడు వ్యసనాలకు బానిసలైన వారిని వాటిని మానెయ్యమంటే అది వాళ్ళకి అసాధ్యమని ఎలా అనిపిస్తుందో, ఈ లోకభోగాలకి అలవాటు పడిన వారికి ఈ లోకభోగాలకు దూరంగా ఉండటం అసాధ్యంగా అనిపిస్తుంది. సుఖవంతమైన జీవితం జీవించటం కూడా ఒక వ్యసనములాంటిదే. సుఖవంతమైన జీవితం జీవించడం కోసం డబ్బు సంపాదన అనేది ఒక వ్యసనంగా మారిన తర్వాత, డబ్బు సంపాదన, విలాసవంతమైన జీవితం, సుఖవంతమైన జీవితానికి దూరంగా ఉండటం అసాధ్య మవుతుంది. అసాధ్యమైన వాటిని ప్రభువుతో సాధ్యము చేయవచ్చును. *'ఇది మనుష్యులకు అసాధ్యమే గాని దేవునికి సమస్తము సాధ్యము' (మత్తయి 19:26)* అని యేసుప్రభువు చెప్పాడు. సముద్రపు నీరంతా ఉప్పగా ఉన్నప్పటికీ సముద్రపు చేప మాత్రము ఉప్పగా ఉండదు. మరి ఉప్పు నీటిలో ఉంటూ కూడా ఆ ఉప్పు స్వభావాన్ని చేప దానికి అన్వయించుకోనట్లే మనం పాపమయమైన ఈ లోకంలో ఉన్నప్పటికీ ఈ లోకపు పాప స్వభావాన్ని మనం అన్వయించుకోకూడదు. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు, ఇతరులను చూసి మనం కూడా ఈ లోకానికి, వాటిలో ఉన్నవాటికి బానిసలమవుతున్నాం. *'ఈ లోకములో ఉన్నదంతయు అనగా శరీరాశయు, నేత్రాశయు, జీవపుడంబమును తండ్రి వలన పుట్టినవి కావు; అవి లోకసంబంధమైనవే' (1యోహాను 2:16).* యేసుప్రభువు ఉన్న జీవితాలు ఈ లోక స్వభావాలైన నేత్రాశ, శరీరాశ, జీవపు డంబము విరుద్ధంగానే ఉంటాయి. ఈ లోక సంబంధమైన శరీరాశ, నేత్రాశ, జీవపు డంబములు మనల్ని ఈ లోకముతో స్నేహం చేసేలా చేస్తాయి. *'ఈ లోకముతో స్నేహము దేవునితో వైరమని మీరెరుగరా? కాబట్టి ఎవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును' (యాకోబు 4:4).* ఈ లోకంతో స్నేహం చేసేవారు మన చుట్టూ ఎంతోమంది నివసిస్తుంటారు. వారి ప్రభావం మన మీద ఎంతో కొంత ఉంటుంది. చాలామంది భక్తిపరులైన క్రైస్తవులు సైతం అన్యజనుల వలన ప్రభావితం అయ్యి వారిలా జీవించాలని కోరుకుంటారు. అయినప్పటికీ మనం అన్యజనుల్లాగా ఉండ కూడదు. 'అన్యజనులు వీటన్నిటి విషయమై విచారింతురు' అని యేసుప్రభువు చెప్పింది ఈ లోకాశల గురించే. లోకాశలకు లోనైన వారు వాక్యమును అంగీకరించరు. ఒకవేళ అంగీకరిం చినా ఐహిక విచారములు, ధనమోసము, ఇతరములైన అపేక్షలు ఉండటం వలన అవి వాక్యమును అణచివేస్తుంది. (మార్కు 4:19). ఈ లోకంలో ప్రతిరోజు జరిగే అనేకమైన నేరాలు, ఘోరాలకి కారణం ఈ లోకాను సారమైన జీవితమే కారణం. ఈ లోకంతో స్నేహం చేసేవారు సుఖమనుభవిస్తారే కాని వారికి మనఃశ్శాంతి ఉండదు. ఈ లోకం ఏ మనిషికీ ప్రశాంతతని ఇవ్వదు. ఎప్పుడు టెన్షన్‌తో బతకాల్సి వుంటుంది. మనఃశ్శాంతి కోసం రకరకాల ప్రయత్నాలు చేస్తారు కాని, ఈ లోకంలో అది దొరకదు. అందుకే యేసు *'నా శాంతినే మీకనుగ్రహించుచున్నాను, లోకమిచ్చునట్టుగా నేను మీకను గ్రహించుట లేదు' (యోహాను 14:27)* అని చెప్పాడు. ఈ లోకం మనకు ఎప్పటికీ మనఃశ్శాంతిని ఇవ్వదు. దేవుడు మాత్రమే మనుష్యులకు నెమ్మదిని, సంతోషాన్ని, మనఃశ్శాంతిని అనుగ్రహిస్తాడు. కాబట్టి ఈ లోకాన్ని ప్రేమించ కుండా దేవునికి లోబడి జీవించాలి.

# విశ్వము

చంద్రమండలాన్ని చేరినంతలోనే మానవుడు అంత రిక్షాన్ని జయించానని అనుకుంటున్నాడు. అయితే చంద్ర మండలం కేవలం అంతరిక్షం యొక్క అంచు మాత్రమే. అంతరిక్షం మన ఊహలను తలక్రిందులు చేసేటంతటి విశాలమైనది.

కొన్ని నక్షత్రాల యొక్క దూరాన్ని గురించి ఆలోచిద్దాం. మనకు దగ్గర్లో ఉండి మామూలు కంటితో చూడగలిగే నక్షత్రం అల్ఫాసెంటోరి. 40 వేల కోట్ల కిలోమీటర్ల దూరంలో ఉంది. నీవు కాంతివేగంతో ప్రయాణించగలిగినట్లయితే చంద్రున్ని చేరటానికి ఒకటిన్నర సెకన్లు మరియు సూర్యున్ని చేరటానికి ఎనిమిదిన్నర నిమిషాల సమయం పడుతుంది. కాని అదే వేగంతో అల్ఫాసెంటోరి చేరుకోవాలంటే తొమ్మిదిన్నర సంవత్సరాలు ప్రయాణం చేయాలి. నక్షత్ర సముదాయాలు టెలిస్కోపు సహాయంతో కనబడుతున్నాయి. అవి 650 కోట్ల కాంతి సంవత్సరాల దూరంలో ఉన్నాయి. ఇప్పుడు కొన్ని నక్షత్రాల పరిమాణం గురించి చూద్దాము. ఓరియన్ బెల్టులో ఉండే బెటెల్‌గ్యూస్ అనే నక్షత్రం యొక్క వ్యాసం 50 కోట్ల కిలోమీటర్లు. ఈ నక్షత్రం కనుక డొల్లగా ఉన్నట్లయితే అందులో భూమి, సూర్యుని చుట్టూ తన మామూలు కక్ష్యలో పరిభ్రమించవచ్చు. ఎందుచేతనంటే భూమి సూర్యుని చుట్టూ పరిభ్రమించే కక్ష్య వ్యాసం కేవలం 30 కిలోమీటర్లు మాత్రమే.

ఇప్పుడు నక్షత్రాల సంఖ్యను గురించి తెలుసుకుందాం. మన సూర్య కుటుంబం 'పాలపుంత' అనబడే గెలాగ్జీ లేక నక్షత్రవీధిలో భాగం. దీనిలో పదివేల కోట్ల నక్షత్రాలు ఉంటాయి. అందులో సూర్యుడు ఒకటి. మరియు పాలపుంత అనేక అనేక నక్షత్ర వీధులలో ఒకటి మాత్రమే. విశ్వంలో మనం టెలిస్కోపులో చూడగలిగితే కనీసం పదికోట్ల నక్షత్ర సముదాయాలున్నాయి. వాటికి దూరంగా ఇంకా ఎన్నో ఉన్నాయి.

ఈ గ్రహాలు తమ తమ కక్ష్యలలో ఎంత ఖచ్చితంగా తిరుగుతున్నాయో అనేది కూడా చూద్దాము. మనుష్యుని చేత ఎంతో చక్కగా తయారుచేయబడ్డ గడియారము కూడా ఆకాశమందలి నక్షత్రాలంత ఖచ్చితమైనది కాదు. ప్రతి నక్షత్రాన్ని, గ్రహాన్ని సృష్టించి, వాటికి ప్రణాళిక ఏర్పాటు చేసిన ఏదో ఒక అత్యున్నతమైన జ్ఞానము తప్పని సరిగా ఈ విశ్వానికంతటికీ వెనుక ఉండి ఉండాలి. ఎంత విశాలమైనది విశ్వం. ఎంత చిన్నవాడు మానవుడు. బైబిలును వ్రాసిన వారిలో ఒకరు ఈ విధంగా వ్రాశారు. నేను రాత్రివేళ ఆకాశాన్ని నక్షత్రాలను చూసినప్పుడు ఓ దేవా! నీవు ఈ అల్పుడైన మానవుని యెడల ఆసక్తి ఎందుకు చూపుతున్నావో అర్ధం చేసుకోలేకుండా ఉన్నాను. అయిన ప్పటికీ ఈ విశ్వమంతటికీ సృష్టికర్తయైన దేవుడు మన గురించి జాగ్రత్త తీసికొంటున్నాడు. ఈ అద్భుతమైన సత్యాన్ని బైబిలులో మనం నేర్చుకుంటాము.

ఏదైనా ఒక వస్తువు యొక్క విలువ దాని పరిమాణం బట్టి నిర్ణయమగును. ఒక లక్షాధికారికి ఎకరాల కొద్దీ భూమి ఉండవచ్చును. కాని అతనికి వాని యొక్క చిన్నబిడ్డ తనకున్న ఎంతో భూమికన్నా విలువైనవాడు. దేవుని విషయంలోనూ అంతే. అంతరిక్షం ఎంతో గొప్పది కావచ్చు, నక్షత్రాలు వాటి పరిమాణాంలో మరెంతో పెద్దవి కావచ్చు. కాని దేవుడు మానవుని ఆయన యొక్క మిగిలిన సృష్టికంటే ఎక్కువగా ప్రేమించి కాపాడుతున్నాడు. మానవుడు దేవుని కుమారుడుగా ఉండుటకు, దేవునితో సహవాసం కొరకు సృజించబడ్డాడు. దేవునితో అటువంటి సహవాసం కలిగియుండటం మన ఉనికికి ఒక అర్ధాన్ని, ఒక ఉద్దేశాన్ని ఇస్తుంది. మనం సృష్టిలో దేవుని యొక్క గొప్పతనాన్ని చూడగలం కాని దేవుడు మనలను ప్రేమిస్తున్నాడని, మరియు మన గురించి జాగ్రత్త తీసుకుం టున్నాడని బైబిలు బయలుపరుస్తుంది.

సాక్ష్యము

# కుమారుని సమర్పణ

నా పేరు చంద్రకుమారి. నేను అన్యురాలనైనను దేవుడు ఆశ్చర్యకర రీతిలో నన్ను నా కుటుంబాన్ని రక్షించుకున్నాడు. యేసయ్య కుమార్తెగా ఉన్న నేను, ఆయన కిష్టమైనది చేయాలని, ఇంతచేసిన ప్రభువుకు సంతోషం కలిగించాలనే తీవ్రత ఎక్కువవుతోంది. యేసయ్యను గురించి తెలుసుకొన్న నా బిడ్డలు అతి చిన్న వయస్సులోనే 15, 16 సం॥లలోనే బాప్తిస్మం కావాలని పట్టుబట్టారు. పాస్టరుగారు ఒప్పుకోలేదు. 'మీరు యౌవస్తులు. ప్రభువులో స్థిరులుగా ఉన్న తరువాతనే బాప్తిస్మం అన్నారు. అందుకు మా పిల్లలు ప్రభువు దొంగవలె వస్తానన్నాడు. ఎప్పుడు వస్తాడో తెలియదు. ప్రభువునందు విశ్వాసముంచిన వారే ఆయన రాకడలో ఎత్తబడతారు కదా. పాస్టరుగారు, మరి మీరు మమ్ములను ఆపుతున్నారు. రేపు యేసయ్యవస్తే మా గతి ఏమిటి? మీరు మాకు సిఫారసు చేస్తారా చెప్పండి, లేదా ఎప్పుడు వస్తాడో చెప్పండి. మేము రక్షణ పొందే వరకు యేసయ్య ఆగుతాడా? రక్షణ పొందక పోతే ప్రతిదినం మాకు భయమేస్తుంది. రక్షింపబడితేనే మాకు ధైర్యం, యేసయ్య ఎప్పుడొస్తే అప్పుడు మేమూ యేసయ్యతో వెళతామన్న విశ్రాంత అన్నప్పుడు, పాస్టరు గారు బిడ్డలిద్దరికీ బాప్తిస్మం ఇచ్చారు. ఇప్పుడు ఇంట్లో నలుగురికీ ఒకటే ఆశ ఈ అనుభవాన్ని, రక్షణ సువార్తను అన్యులకు ప్రకటించాలి అన్నది. మమ్ములను ఇంతగా ప్రేమించిన మా యేసయ్యకు ఏమన్నా చేయాలని ఆశ. ఆయన చివరగా ఒక ఆజ్ఞ ఇచ్చాడు కదా 'సర్వసృష్టికి వెళ్లి సువార్త ప్రకటించబడి' అని. ఆ ఆజ్ఞ నెరవేర్చాలని మా హృదయాలు యేసయ్యపట్ల కృతజ్ఞతతో నిండి యున్నవి. ఆశ పద్ద ప్రాణమును తృప్తి పరచే దేవుడు మా కోరిక తీర్చుటకు ఒక ద్వారం తెరిచాడు. ఒక దైవజనుడు ఇలాంటి ఆశగలిగిన వారితో కలిసి అనేక వందలాది పల్లెలకు వెళ్ళి సువార్త చెబుతున్నట్లు సాక్ష్యం చెప్పాడు. మేము కూడ ప్రజల యొద్దకు మా స్వంత వ్యయ ప్రయాసలతో వెళ్ళి కూడలి రోడ్లలో నిలువబడి కరపత్రాలు, క్రొత్త నిబంధన గ్రంథాలు పంచి దేవుని రక్షణ సువార్త ప్రకటించే వారము.

మా అబ్బాయి అనేక ఆత్మలను ప్రభువు యొద్దకు నడిపించినట్లు ఒకరోజు దర్శనంలో చూశాను. బాబును చిన్నతనం నుండి ఇంజినీరును చేయాలని మా కోరిక. ప్రభువును అంగీకరించిన తరువాత పిల్లలు చదువు కుంటున్నా. మేము పని పాటలు చేసుకుంటున్నా విరామ సమయంలో ప్రభువు పని చేస్తున్నాం. అలాగే బాబు ఇంజినీరై ఇంకా ఎక్కువ డబ్బు సంపాదించి ఆ డబ్బుతో తన విరామ సమయంలో ప్రభువు పని చేసి దర్శనంలో నేను చూచిన విధంగా ఎన్నో ఆత్మలను సంపాదిస్తాడేమో అనుకున్నాను. బిడ్డను సంపూర్ణంగా దేవుని సేవకు సమర్పించడం అనేది. మాకు తెలియదు. ఎందుకంటే అప్పటికి ప్రభువు బిడ్డలుగా మేము నెలల బిడ్డలమే. అయితే ఏమి విన్నామో, ఏమి అనుభవించామో, ఏమి విచారించి తెలిసుకున్నామో అదే సువార్త ప్రకటించేవారం. బైబిలు పరిజ్ఞానం అంతగా లేదు.

మా అబ్బాయికి పదవ తరగతి పరీక్షలు దగ్గరకు వచ్చాయి. అప్పుడు అనుకోకుండా ఒక దైవజనుని తండ్రి మా ఇంటికి రావడం జరిగింది. మాటల మధ్యలో తన గురించి చెప్తూ తన బిడ్డను చిన్నప్పుడే ప్రభువు సేవకు సమర్పించారట. యౌవనస్తుడైన తరువాత ఆ కుమారుడు మంచి మార్కులతో పాసై, తోటి స్నేహితులవలె ఉన్నత చదువులు చదవటానికి ఇష్టపడ్డాడు గాని సంచి తగిలించు కొని సేవ చేయడానికి ఇష్టపడలేదని, ఉన్నత విద్య చదివి ఉద్యోగ విషయాలలో ఎన్నో ఇబ్బందులకు, ఆశాంతికి గురయ్యాడని, అప్పుడు తల్లిదండ్రుల మాట ప్రకారం సెమినరికి వెళ్లి వచ్చి, ఒక చిన్న ఆలయానికి పాస్టరై, తరువాత ప్రభువువల్ల దీవించబడి ఎంతో పెద్ద సంఘాన్ని నడుపుతున్నాడని చెప్పాడు. మొదటిసారిగా నాకు ఆలోచన మొదలైంది. అయితే ప్రభువా, నా బిడ్డపట్ల నీ చిత్తమేమిటి? నా బిడ్డ ఇంజినీరై ఉద్యోగం చేస్తూ నీ సేవ చేయాలని మా కోరిక. బిడ్డ కోరిక కూడ. కాని ఇప్పుడు క్రొత్త మాట వింటున్నాం ప్రభువు కొందరిని సంపూర్ణ సేవకు పిలుస్తారని. మొదటి నుండి మాకు కేవలం డబ్బులు ఖర్చు పెట్టటం

కన్నా, స్వయంగా సేవ చేయటం ఎంతో తృప్తినిచ్చేది. పదవ తరగతి పరీక్ష ఫలితాలు వచ్చాయి. మా బాబు ఫస్ట్ క్లాసులో పాసయ్యాడు. మా వారు అబ్బాయిని యం.పి.సిలో జాయిన్ చేయాలని నిర్ణయించుకున్నారు. నాకు దేవుని చిత్తం ఏమిటో అర్థం కాలేదు. సంపూర్ణ సేవ చేయాలనా? లేక ఇప్పటిలాగే మా విరామ సమయంలో సేవ చేయడమా? ఏది దేవుని చిత్తమా? అని ఆలోచిస్తున్నాను. 'యేసయ్యా, నీవు మాట్లాడే దేవుడవు కాబట్టి నీ చిత్తమేమిటో తెలియజేయి. నీ చిత్తం సంపూర్ణసేవ అయితే నీవే నా బిడ్డను సిద్ధపరచుకొంటానని నాకు వాగ్దానం ఇవ్వు. ఎందుకంటే బిడ్డ ఇంజినీరైతే ఎక్కువ ధనంతో మరింత ఎక్కువ సేవ చేయాలని నా భర్త ఆపడుతున్నాడు. కాబట్టి నేను బిడ్డను సంపూర్ణ సేవకునిగా సిద్ధపరుస్తానని చెప్పలేను. నీకైతే సమస్తము సాధ్యము, అంతేకాదు మాట ఇస్తే నెరవేర్చే దేవుడవు నీ చిత్తం ఇంజి నీరు అయి సేవచేయడమైతే, నా భర్త బిడ్డను యం.పి.సి. జాయిన్ చేసినా నాకు బాధ ఉండదు. కాబట్టి నీ చిత్తమేమిటో తెలియజేసే వరకు ఆహారం ముట్టనని' ప్రార్థించటం మొదలు పెట్టాను. రెండు రోజులు గడిచాయి. దేవుని నుండి ఎలాంటి జవాబు రాలేదు. మూడవ రోజు చాలా వీరసంగా ఉంది. కేవలం మంచినీళ్లు ఒక్కటే త్రాగుతున్నాను. ఆ రోజు ఆదివారం. పెద్ద చదువులు చదివించి, పెద్ద ఉద్యోగం చూస్తూ గొప్పగా సేవ చేయాలని నా భర్త ఆలోచిస్తుంటే నేను సంపూర్ణ సేవ గురించి ఆలోచిస్తున్నాను. నేను ఉపవాసం ఉంటున్న విషయం మా వారికి తెలియదు. వంట పూర్తయితే కాని ఆరాధనకు రావడానికి లేదని మా వారు అన్నారు. ఆ రోజు ప్రసంగంలో నైనా ప్రభువు బాబు గురించి ఏదైనా చెపుతాడని ఆశించిన నాకు గుడికి వెళ్ళడానికి ఆటంకం కలిగింది. వంట చేస్తూ ప్రభువా నాకు సమాధానం చెప్పక పోతే ఎన్ని దినాలైనా ఏమీ తినకుండా ఇలానే ఉంటాను' అని ప్రార్థన చేసుకున్నాను. ఉదయం ఆరాధన నుండి అందరూ వచ్చేశారు. నా వంట పని కూడ పూర్తయింది. గుడిలో మధ్యాహ్నం ఒక ఆరాధన విషయం గుర్తుకొచ్చి ఆరాధనకు వెళ్లాను. గుడిలో మోకరించి ప్రార్థిస్తుంటే ఎంతో దుఃఖం వచ్చింది. నాతో మాట్లాడు ప్రభువా, నీ చిత్తమేమిటో తెలియజేయయ్యా అని అడుగుతున్నాను. అంతలో పాస్టరు గారు పుల్‌పిట్ మీదకు వచ్చి... మూల వాక్యం తీసుకున్నారు. ఆశ్చర్యకర రీతిగా ప్రభువు వాక్యం ద్వారా నాతో మాట్లాడు తున్నాడు. ఆ రోజు హన్నా, సమూయేలు గురించి ప్రసంగం, ప్రసంగంలో 'ఈ రోజుల్లో క్రైస్తవులు తమ ప్రథమ సంతానాన్ని దేవుని పరిచర్యకు ఇవ్వడంలేదు. అందరూ తమ బిడ్డలు ఇంజినీర్లు, డాక్టర్లు కావాలని ఆరాటపడుతున్నారు. సేవకు లకు కూడ పదివేలు జీతాలు ప్రకటించి, మంచి వసతి ఇస్తామంటే మాత్రం డొనేషన్లు కట్టి మరీ పిల్లలను సేవకులుగా పంపుతారు. ప్రథమఫలం ప్రభువు సేవకే. అంతేకాదు ఏ తల్లిదండ్రులైతే తమ బిడ్డను సేవకు పంపుతారో ఆ బిడ్డను, వారి కుటుంబాన్ని దేవుడు దీవిస్తాడు' అని చెప్పారు. సరిగ్గా అప్పుడే నన్ను యింటికి తీసుకెళ్లడానికి వచ్చిన నా కుమారుడు గుడి బయట ఉండకుండా, పుల్‌పిట్ దగ్గర మొదటి వరుసలోకి వస్తున్నాడు. ప్రభువు ఆత్మ నా బిడ్డని దీవించినది నా కళ్ళకు చూపుటకే మధ్యాహ్నం ఆరాధన చివరలో ప్రభువు నా బిడ్డని గుడికి తెచ్చాడని గ్రహించాను.

సమూయేలువలె యాజకుడిగా, ప్రవక్తగా, రాజులను అభిషేకించే బిడ్డగా దీవిస్తాడని పాస్టర్‌గారు చెప్పిన మాటలు నా హృదయంలో భద్రంగా ఉన్నాయి. వాటి నెరవేర్పు కొరకు కనిపెట్టుకొని ఉన్నాను. మూడు రోజులుగా ఉపవాసంతో నీరసంగా ఉన్న నాకు ఆ సమయంలో ఎంతో ఉత్సాహం, సంతోషం కలిగాయి. ఆనందంతో ఇంటికి వచ్చి నా భర్తకు చెప్పాను. కాని బాబు విషయంలో సేవ నా దర్శనం, ప్రభువు చిత్తం నా అనుభవమే కాబట్టి. నా భర్త తన ఇష్టప్రకారం బాబుని కాలేజీలో చేర్పించాడు. నా బిడ్డను ప్రభువే సిద్ధ పరుస్తాడు దేవుడు వాగ్దానం ఇస్తే నెరవేరుస్తాడు కాబట్టి నేను మౌనంగా ఉన్నాను. కాలేజికి పంపేటప్పుడు ప్రభువా బిడ్డను నీ జ్ఞానంతో నింపు ప్రభువా, ఈ కాలేజీ చదువు నీ సేవకు పనికి రాదు కదా  అని దీనంగా ప్రార్థించేదానను. కాలేజీ రెండో సం॥లో బాబుకి తీవ్రమైన టైఫాయిడ్ జ్వరం వచ్చింది. పది రోజులైనా తగ్గలేదు. అప్పుడు మా వారితో 'ఆనాడు దైవజనుడు సేవకు బిడ్డను సమర్పిస్తే వాడు లోక రీతిగా ఉన్నప్పుడు శ్రమలు వచ్చాయని తిరిగి సెమినరి

చదవడానికి వెళ్లాడని చెప్పారు కదా. మన బిడ్డను కూడ సంపూర్ణ సేవకు సమర్పించకుండా ఇలా ఇంజినీరు చదివించబట్టే జబ్బున పడ్డాడు. ఇప్పటికైనా సంపూర్ణ సేవకు సమర్పించండి' అని చెప్పాను. అప్పుడు నా భర్త 'నీ ఇష్టాన్ని ఇలా చెప్పకు' అని వారించారు.

21 రోజుల తర్వాత జ్వరం తగ్గింది. ఒక నెల రోజులు విశ్రాంతి తీసుకున్నాక తిరిగి కాలేజీకి పంపవచ్చు అన్నారు. నెల రోజులు అయిపోయే లోపల మరలా టైఫాయిడ్ తిరగ బెట్టింది. ఈ సారి ఏ మందులు వాడినా పనిచేయడం లేదు. బిడ్డ బాధను చూడలేకున్నాం. ఇటువంటి వ్యాధి బాధలో నా తండ్రి తాను పూజించిన విగ్రహాలను దూషించి, బయట పారవేశారు. 'నాన్న అయితే విగ్రహాలను పూజించారు. నోరుండి పలుకని, చెవులుండి వినలేని, చేతులుండి సహాయం చేయలేని వాటిని పూజించబట్టి విడిచిపెట్టారు. కానీ యేసయ్యా నీవు సజీవుడవు. ప్రేమగలవాడవు, నమ్మ దగినవాడవు, మాట తప్పని వాడవు కాబట్టి నా బిడ్డకు ప్రాణాపాయం జరుగదు. నా బిడ్డ అనేక ఆత్మలను రక్షిస్తాడని నాకు దర్శనమిచ్చావు కాబట్టి నేను నిన్ను విడువను తండ్రీ' అనుకున్నాను. వారం రోజుల తర్వాత మాట కూడ పలుక లేని స్థితిలోకి బిడ్డ వెళ్లాడు. డాక్టరు ఇది డెంగ్యూ జ్వరంగా ఉంది అంతు పట్టటం లేదు అన్నాడు. ఈ రాత్రి ఉండి రేపు మద్రాసు తీసుకెళ్లండి అని చెప్పారు. ఆ మాట చెప్పగానే నేను నా భర్త కన్నీరుమున్నీరుగా ఏడ్చాము. అప్పుడు నా భర్త బాబు మంచం దగ్గర మోకరించి 'ప్రభువా నా బిడ్డను బ్రతికించు, ఈ బిడ్డను నీ సేవకే సంపూర్ణంగా సమర్పిస్తు న్నాను' అని ఏడ్చి ప్రార్ధించారు. మా యొక్క బాధను చూచిన డాక్టరు ఆ రాత్రి 11 గంటల ప్రాంతంలో ఇంకా ఇద్దరు డాక్టర్లతో వచ్చి చాలాసేపు బాబుని పరీక్షించి క్రొత్త మందులు వ్రాస్తున్నాం. ఈ రాత్రికి ఇవన్నీ వాడి చూడండి. ఏదైనా మార్పు ఉంటే సరే, లేకుంటే మద్రాసు తీసుకెళ్లండి' అని చెప్పారు. ఆ రాత్రి ఆ మందులు వాడాము. టెంపరేచర్ 104 నుండి 100కి వచ్చింది. డాక్టర్లు మీరిక్కడే ఉండొచ్చు, రెండు మూడు రోజుల్లో ఇంటికి వెళ్లొచ్చు. ఆరు నెలలు బెడ్ రెస్ట్ అవసరం అని చెప్పారు.

ఆరు నెలల బెడ్‌రెస్ట్ తరువాత మొదటి ఆదివారం దేవుని ఆలయానికి నడచి వెళ్లాడు బాబు. తన అలవాటు ప్రకారం సండేస్కూల్‌కి వెళ్లాడు. అక్కడ సండేస్కూల్ టీచర్ రాలేదు. బాబుకు పాపకు సండేస్కూల్ అనుభవం ఒక సంవత్సరం మాత్రమే. అక్కడ చిన్నతనం నుండి సండేస్కూలు అనుభవం ఉన్న పిల్లలు చాలామంది ఉన్నారు. అయినా పిల్లలు అల్లరి చేస్తుంటే ఆత్మ ప్రేరణతో బాబు సండేస్కూల్ టీచర్ స్థానంలో కూర్చుని ఆ రోజు సండేస్కూల్ నడిపిం చాడు. ఇంటికి వచ్చాక నాతో జరిగినదంతా చెప్పాడు. నా కన్నుల వెంట ఆనందబాష్పాలు రాలాయి. ఈ ఆరునెలల నుండి నా బిడ్డ గురించి నేను ఎంతో దిగులుపడ్డాను. దేవుడు తను చేయబోయే కార్యాలకు సూచనగా ఇలా కనుపరచి నాకు ఆనందం కలిగించాడని ప్రభువుకు కృతజ్ఞతలు చెప్పుకున్నాను. అప్పటి నుండి నా బిడ్డ సండేస్కూల్ టీచర్‌గా కొనసాగాడు. ఈ అనుభవంవల్ల ప్రతి ఎండాకాలం సెలవుల్లో సాయంత్రం వేళలో ఇంటివద్ద పిల్లలను ప్రార్ధనలో నడిపించేవాడు. ప్రభువు నామానికి మహిమ కలుగును గాక! మన దేవుడు గొప్పవాడు. తమ దేవునిని ఎరుగువారు బలము కలిగి గొప్ప కార్యాలు చేసెదరు. యేసయ్య గురించి బాగుగా తెలిసికొనుటకు, ప్రభువు చిత్తమును తెలుసుకొని, ఆయన కిష్టమైన కార్యాలు చేయుటకు, తనకు పనికివచ్చే పాత్రగా సంపూర్ణంగా మలచబడుట కొరకు ప్రభువు వైపు చూస్తున్నాం. 'నేను నీకు ఉపదేశము చేసెదను, నీవు నడువవలసిన మార్గమును నీకు బోధించెదను, నీ మీద దృష్టియుంచి నీకు ఆలోచన చెప్పెదను' అను దేవుని మాటలయందు నమ్మికయుంచి ప్రభువు నడిపింపు కొరకు కనిపెట్టుకొని యున్నాము. ప్రభువు కృపకు దూరస్థులమైన మమ్మును వెదకి రక్షించి దేవదూతలకు లేని పరిచర్యకు మమ్ము పిలిచిన ఆ కృపా మయుడైన రక్షకుడు మా జీవితాలలో చేసిన కార్యాలను ఈ 'హన్నాకృప' పత్రిక ద్వారా అనేకులకు తెలియజేయుటకు అవకాశం కల్పించిన ఆ దేవాది దేవునికి మరియు హన్నాకృప వారికి మా కుటుంబం తరపున కృతజ్ఞతాభి వందనములు తెలియజేస్తున్నాను.

చిన్నపిల్లల పేజి

# గాలము

ఒక సముద్రంలో ఫిన్ని అనే చేప ఉండేది. అది ఒకరోజు చేపలు పట్టే గాలంని చూసింది. చేపలు పట్టే గాలం చివర ఒక పురుగు (ఎర) వ్రేలాడదీయబడి ఉంటుంది. ఆ రుచికరమైన ఎరను తినాలి అని దాదాపు దగ్గరికి వెళ్ళింది. ఫిన్ని ఎలాగైన ఆ పురుగుని మ్రింగాలని చూస్తుంది. కాని ఫిన్నికి ఆ సముద్రంలో ఉండే ఒక పెద్ద చేప చెప్పిన సంగతులన్ని ఒకటి తరువాత ఒకటి గుర్తుకు రావటం మొదలు పెట్టాయి. అయ్యో! నన్ను ఆ పెద్ద చేప దీనికి దూరంగా ఉండ మంది కదా. కాని ఎందుకు దూరంగా ఉండమంది అని ఆలోచనలో పడింది.

ఇంత మధురంగా ఉండే ఈ పురుగు ఎలా ప్రమాదకం మౌతుంది అని ఆలోచించ సాగింది ఫిన్ని. ఆ పెద్ద చేప చెప్పిన భయంకరమైన కథలలో పురుగు కోసం ఏమి అంత పోరాటం లేదు. అది నిజంగా ప్రమాదమా! ఆ కథలన్ని నిజమేనా? అని ఫిన్నీ అనుకుంది నా అంతట నేనే ఎలాగైనా ఈ కథల గూర్చి నిజం తెలుసుకోవాలి అనుకొని అది వెనక్కి తిరిగి ఆ పురుగు వైపు ఈదటం మొదలుపెట్టింది. దానికి ఆ పురుగు తప్ప దానికి ఉన్న కొక్కెం ఏ మాత్రం కనిపించ టంలేదు. అది నోరు బాగా తెరచి దాని దగ్గరకి వెళ్ళబోతుం డగా ఇంతలో ఎవరో దాన్ని కొట్టినట్లు అనిపించింది. ఫిన్ని వాళ్ళ బాబాయి. గబగబ ఫిన్ని దగ్గరకి వచ్చి ఆ పురుగును తినకుండా లాగింది. అసలు నీకేమయింది? అడిగాడు ఫిన్ని వాళ్ళ బాబాయి కార్కి. నువ్వు అసలు ఏమనుకున్నావు మేమంతా ఈ కథలన్ని సరదాకి చెప్పామనా?

“ఏంటి బాబాయి నువ్వు చెప్పేది, నా కసలు ఏమి అర్థం కావటం లేదు. కొన్ని కొన్ని సార్లు అసలు ఆ కథలన్ని నిజమేనా అనిపిస్తుంది” అని ఫిన్ని తడబడుతు చెప్పింది. అప్పుడు బాబాయి కార్కి కళ్ళు మూసుకొని దుఃఖంతో నా వెనకాల రా నేను నీకు చూపిస్తాను ఆ గాలం ఎంత ప్రమాదమో అన్నాడు. ఫిన్ని వాళ్ళ బాబాయి వెనకాలే తీరం దగ్గరకు వెళ్ళాడు. వాళ్ళ ముందు లెక్కలేనన్ని చేపలు ఉన్నాయి. అవన్నీ బ్రతికే ఉన్నాయి. అక్కడ ఆ చేపలను చూడటానికి చాలా అందంగా ఉన్నాయి. కాని కొద్దిసేపట్లోనే అంతా అయిపోయింది. ఈ లోపలే ఒక పక్షి వచ్చి అక్కడ ఉన్న చేపలను తీసుకొని పోయింది. “చూశావా ఫిన్నీ ఈ విధంగా ఆ గాలం కూడా అంతా నాశనం చేస్తుంది. నేను నిన్ను ఇక్కడికి తీసుకొని రాకముందే ఇంతకు ముందు మేము చెప్పింది నువ్వు నమ్ముతావు అనుకున్నాను. కాని నువ్వు నమ్మలేదు ఇప్పటికైన నమ్ముతావు అనుకుంటున్నాను” అన్నాడు ఫిన్నీ వాళ్ళ బాబాయి కార్కి.

కాని కొన్ని తెలివిగల చేపలు గాలంలో పడకుండా పురుగుని తీసుకొని తిన్నాయి కదా! కొన్ని కథలలో ఈ ఎరలో చిక్కుకున్న చేపలు నాలాగా తెలివైనవి కావు అని తన గురించి అదే గొప్పగా అనుకోవటం మొదలుపెట్టింది ఫిన్నీ. రోజు రోజుకి ఆ సముద్రంలో చాలా గాలాలను చూస్తూ వుంది. ఆ గాలాలు రకరకాల ఆకారాలలో , రకరకాల రంగులలో ఉన్న ఎరలతో ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయి. రోజు కొంచెం కొంచెం దగ్గరకి వెళ్ళడం మొదలుపెట్టింది ఫిన్నీ. గాలానికి ఎంత దగ్గరగా వెళ్తున్న తనకు ఎటువంటి హాని జరగకపోవడంతో గాలం వలన తనకెటువంటి ప్రమాదం లేదని, పెద్దవాళ్ళు చెప్పింది అంతా అబద్ధమని నిశ్చయించుకొని ఒకరోజు గాలానికున్న ఆ పురుగును నోటితో పట్టుకొంది ఫిన్నీ ఎంతో ఆతృంగా. ఇంకేముంది ఆ ఎరలో చిక్కుకుంది ఫిన్నీ. ఏంటి ఇది రుచిగా లేదు. అంటే ఇది నకిలీది అన్నమాట ఒక్కసారిగా ఫిన్నీ భయపడిపోయింది. ఈ ఎరని బయటకి ఊసేదా అని అనుకునేలోపలే నీటి నుంచి ఎవరో బయటకి లాగుతున్నట్లు అనిపించింది. చాలాసేపు పోరాడింది కాని అలసిపోయింది. దానికి అర్థమైయింది. అది ఈ పోరాటంలో ఓడిపోయిందని. దానికి ఇంకో రోజు లేదు.

పిల్లలు మీరు తెలుసుకోవాలసినదేమంటే సాతాను మనల్ని ప్రతి రోజు పాపానికి ఆకర్షింపజేస్తుంది. అది మనల్ని యేసు ప్రభువునుండి దూరం చేయాలని చూస్తువుంటుంది. సాతాను అలసిపోకుండా మనకి వెంట వెంటనే ఎరలను వేస్తానే ఉంటుంది. సాతను మన ముందు ఎలాంటి ఎరనైన వేస్తుంది అది అసలు దేనిని లెక్క చెయ్యదు. అది అబద్ధములకు తండ్రి యేసుప్రభువు ప్రేమించే వారిని నాశనం చేయాలనుకుంటుంది. అందుకని మనము ఎప్పుడు దేవుని కవచం వేసుకుని ఉండాలి. అంటే ప్రతి రోజు దేవుని వాక్యం చదివి ప్రార్ధన చేసుకుంటే మనం ఎలాంటి ఆకర్షణనైన జయించి సాతానును ఓడించవచ్చు.

## చందాదారుల వివరములు

1. అపో. ఎబినేజర్‌గారు (హైదరాబాద్)–1500 (నెలకు)
2. దాసరి శ్యామ్ హయ్యర్ పాల్ – 2000 (నెలకు)
3. గంధం డేవిడ్ నీలకాంత్ (నెల్లూరు) –1000 (నెలకు)
4. మేరిసలోమి, సిరివెళ్ళ, కర్నూలుజిల్లా 5000/-
5. ముద్ద సామ్యేల్ విల్సన్ – 500 (ప్రతి నెల)
6. జి. స్టాలిన్ (కావలి)
7. పాస్టర్ కంచెర్ల ప్రభుదాస్ (గుంటూరు)
8. సుమతి చక్రవర్తి
9. దాసరి. మాధవరావు
10. వి. రత్నమ్మ, హైదరాబాద్ 350/-
11. జి. కళావతి, ఒంగోలు 350/-
12. వి. కస్తూరి, భీమవరం 500/-
13. జయ, గుంటూరు – 1500/-
14. కె. రజిని, నరసరావుపేట – 1000/-
15. శ్రీమతి శాంతాగ్రేస్, మచిలీపట్నం 500/-
16. శ్రీమతి కె. కల్పన, గోవా – 350/-
17. శ్రీ జి. వెంకటేశ్వర్లు, కొత్తపల్లి – 350/-

**పరిశుద్ధగ్రంథ పరిశోధనా పట్టిక – 10 జవాబు**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 అ | 2 గ | మ్య | 3 ము | లు | | 4 సూ | | 5 క |
| | లి | | మ | | 6 లే | త | ప | చ్చ |
| 7 మా | ల | బ | నా | | | ర్య | | డ |
| | య | | 8 నా | 9 శ | న | పు | ర | ము |
| 10 ప | | 11 ము | | కు | | కాం | | లు |
| 12 ర | క్ష | ణ | ది | న | 13 ము | | 14 ప | |
| లో | | ర్ప | | | 15 ణ | ర | ద | ఆ |
| 16 క | క | నా | ను | | ర | | హో | |
| ము | | పా | | 17 సం | చ | క | రు | వు |

**పరిశుద్ధ గ్రంథ పరిశోధనా పట్టిక – 10**
**సరైన జవాబులు పంపించిన వారు**

1. డి. మెర్సీ ఇశ్రాయేల్, నెల్లూరు
2. డి. సురేష్ కుమార్, రెంపడం, విజయనగరం
3. జి.యస్.యస్. ప్రసాద్, వైజాగ్
4. కె. రూత్ ఇవాంజిలిన్, హైదరాబాద్
5. టి. హదస్సా, ఆదిలాబాద్
6. కె. దివ్యవాణి, బెంగుళూరు
7. శ్రీమతి బి. ఆనీమేరి, హైదరాబాద్

## ప్రకటన

**క్రైస్తవ కథలు, వ్యాసాలు, రచనలు, కవితలు, పాటలు మొదలగునవి మా ప్రియ పాఠకుల నుండి కోరడమైనది. ఆసక్తి గలవారు తమ తమ భావాలను మా పత్రిక ద్వారా పాఠకులకు అందించవచ్చు. ఉత్తమ కథకు నగదు బహుమానం వుంటుంది. క్రైస్తవకథ ఏదైనా 2 పేజీలకు మించకూడదు.**

# కృపాదానం

కృపాదానం సంపూర్ణ సమర్పణలో ప్రవేశించిన సమయానికి కుటుంబమంతా విశ్వాస జీవితంలో ప్రవేశించింది. కుటుంబమంతా అటువంటి జీవితమునకు అలవాటు పడటం మొదలుపెట్టారు. ఎలా అంటే అన్నం ఉంటే తింటారు లేకపోతే మంచినీళ్ళు త్రాగి పండుకుంటారు. దుప్పట్లు లేవు కనుక ఇరిగిపోయిన తడిక ముక్కలనే పరుచుకొని పండుకోవటం వంటి అనేకమైన ఇబ్బందులను ఖాతరు చేయక విశ్వాసంతో జీవించడం మొదలుపెట్టారు.

ఒకసారి మల్లెల విలియం, కృపాదానంతో మాట్లాడుతూ "బ్రదర్ సేవ చెయ్యాలంటే ఎవరితోనైన కలసి చెయ్యకూడదా?" అన్నాడు. "మీరేం అంటున్నారు? దేవుడు ఎవరైనా ఓ మనిషి ద్వారా మాత్రమే డబ్బులు ఇస్తాడనా? ఏదో విధంగా డబ్బులు ఇవ్వలేడనా? ఇశ్రాయేలీయులు పాతిక లక్షల మందికి అన్నం ఆకాశం నుండి కురిపించాడు. నదులంత విస్తారంగా నీళ్ళు రాతి బండలో నుండి తెప్పించాడు. ఆ దేవునిలో ఏ మాత్రం మార్పు లేదు కదా! కాబట్టి దేవుడు ఒక మనిషి ద్వారానే సహాయం చేస్తాడు అని చెప్పలేము. దేవుడు ఎలా అయినా మన అవసరాలు తీర్చగలడు కదా. దేవుడు ఇశ్రాయేలీయులందరికి ఒక్క మోషే ద్వారానే ఆహారాన్ని ఇప్పించ్చాడే కాని, ఒక్కొక్కరి వ్యక్తిగత ప్రార్థనలను విని ఎవరికి తగినట్లుగా వారికి విడివిడిగా అన్నం (మన్నా) కురిపించలేదు కదా! అని మీరు అనవచ్చు. అలా విడివిగా కురిపించకపోయినా దేవుడు వారి వారి విశ్వాస జీవితం విడివిడిగా గమనించాడు కదా! శుక్రవారం తప్పితే ఎవరైనా రేపటి కొరకు ఆహారం కూర్చుకుంటే అది పురుగులు పట్టి వాసన కొడుతుంది అని ఒక నియమం పెట్టాడు. దాని ప్రకారం జీవించిన వారికి దేవుడు సమృద్ధిగా ఇచ్చాడు కదా! అదే విధంగా నేను ఆయన సేవకుడిని కనుక నామీద ప్రత్యేక దృష్టి ఉంచుతాడు. నాకు ఉన్న అవసరాలు అన్నీ తీర్చబడక పోవడానికి కారణం దేవునికి శక్తిలేక కాదు కదా బ్రదర్" అన్నాడు కృపాదానం. ఆయనకి శక్తి లేక అని నేను అనను కాని ఇంతమంది పిల్లలతో సేవకు సమర్పించుకోవటం ఆయన చిత్తమా? అన్నాడు విలియం. సేవ చెయ్యాలనే భావన గత రెండుసంవత్సరాలుగా ఉన్నది. కాని ధైర్యం చాలలేదు బ్రదర్! ఆయన స్వరముతో కృపాదానం నా సేవ చెయ్యి అనే మాట స్పష్టంగా విన్నాను. ఆయన చిత్త ప్రకారమే సేవ చేస్తున్నాను అన్నాడు కృపాదానం.

ఆ రోజుల్లో ఒంగోలులోని బాప్టిస్టు చర్చిలో సాధు పాస్టర్‌గారి వయస్సు పైబడినందున ఆయన రిటైర్ కాగా చర్చికి పాస్టరు గారు లేరు, అప్పటి స్టాండింగ్ కమిటి ఆదివారము ఆరాధనను, వాక్య పరిచర్యను వరుసగా ప్రతి ఆదివారము కృపాదానంతో చేయించారు. వాక్యము వినిన వారందరికి తృప్తిగా ఉండేది. కొంతమంది మిషనరీలకు కృపాదానం లోబడని వాడైనందున పాస్టరుగా అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. కృపాదానం కూడా గట్టిగా ప్రయత్నం చేయలేదు. ఒకవేళ కృపాదానంని చర్చి పాస్టరుగా అప్పటి స్టాండింగ్ కమిటి కాని, మిషనరీవారు కాని అపాయింట్ చేసి ఉంటే, నేడు గ్రామ గ్రామాలలో స్థాపింపబడిన చర్చిలు,రెండు రాష్ట్రాలలో ఏర్పరచబడిన అనాధ శరణాలయాలు ఉండేవి కాదు కదా! ఆయనకు 12 మంది సంతానం. 12 మందిలో 10 మంది సేవకులై వారి సంతానము కూడా (మనుమలు, మనుమరాండ్రు) సువార్తికులై దేశ విదేశాలలో సేవ చేసేవారు కాదు కదా!

కృపాదానం సాధారణంగా ఇతర సువార్తికులు సేవకులు పాస్టర్లతో కలవకపోవడం వలన ఎప్పుడైనా అటువంటి సందర్భము సంభవిస్తే కృపాదానంను అందరికంటే తక్కువగా, చులకనగా చూచేవారు. బయట వారే కాక, తన భార్యకు ఉన్న ముగ్గురు తమ్ముళ్ళు వారి అక్క బావలు చాలా దుఃఖపరిచే విధంగా అసభ్యకరంగా

మాట్లాడేవారు. ఇటువంటి అవమానములను భరించటం ప్రభువుతో చాలా సన్నిహితంగా జీవించే వారికే సాధ్యమవుతుంది. ఊహ తెలిసిననాటి నుండి తన తల్లి అక్కమ్మ గారి వలన, ఆమె ప్రతి పనికి. ప్రతి సమస్యకు ప్రార్థన అంటూ నూరిపోయడం వలన ప్రార్థన కృపాదానం గారి జీవితంలో భాగమైంది. కృపాదానం పెండ్లి కాకపూర్వం తెలంగాణాలో (పెద్దపల్లి) తన అన్న పాస్టరుగా పనిచేస్తుంటే ఆయనకు సహకారిగా ఉన్నాడు. వివాహం అనంతరం 1942లో బొంబాయి దగ్గర దేవలాలిలో ఆర్మీలో రెండవ ప్రపంచయుద్ధంలో 1945 వరకు పాల్గొని తిరిగి వచ్చిన తర్వాత 1951లో విజయవాడ గుణదల మెట్రోపాలిటన్ మిషన్‌లో పాస్టరుగా చేరి నూజివీడు చుట్టుప్రక్కల రావిచర్ల ఈదర మర్సపూడి గ్రామాలలో సేవచేశారు. 1953లో రామాయపట్నం థియొలాజికల్ సెమినరిలో డాక్టర్ బ్లాంచర్డు బి.టి. హెచ్. ఇంగ్లీషు కోర్సు ప్రారంభించినపుడు తన పెద్ద కుమార్తె రత్నకుమారితో కలిసి ఆ కోర్సులో చేరాడు. అయితే 1955 ముగింపులో నెల్లూరు దగ్గర ఆత్మకూరులో ఫీల్డ్ మినిస్టరుగా పని మాని, ఒంగోలు స్వగ్రామమునకు వచ్చాడు. 1958లో ఒంగోలులో అన్ డినామినేషన్ చర్చ్ ఆఫ్ ది లార్డ్ అని సంస్థ ప్రారంభించాడు. కాని చేతిలో బైబిల్ కాలేజి డిగ్రీ లేదన్న కొరత ఉండినది.

యస్.యస్.యల్.సి. పాసయ్యాడు కృపాదానం పెద్దకొడుకు శ్యామ్. ఒంగోల్లో కాలేజి లేనందున కాలేజీ చదువుకు గుంటూరు వెళ్ళాల్సిందే! గుంటూరులో చదివే స్థోమత లేనందువల్ల ఇక చదువు ఆపేయాలనుకున్నాడు శ్యామ్. అందుకు కృపాదానం ఒప్పుకోలేదు. నిన్ను దేవుని సేవకు సమర్పించుకున్నాను. నువ్వు బి.ఎ. చదివి, బి.ఇ.డి. చదవాలి, తర్వాత సేవ చెయ్యాలి అన్నాడు. ఇంత కష్ట కాలంలో పై చదువులు చదవకపోతే ఏమి? సేవ చెయ్యటానికి యస్.యస్.యల్.సి. చాలదా? అంటే, అలా కాదు, దేవునికి ఇచ్చే అర్పణ ఘనమైనదిగా ఉండాలి. నాలుగు సంవత్సరాలు ఎంతలో వస్తాయి? రోజు ప్రార్థన కొండకు వెళ్ళి ప్రార్థన చేస్తున్నాను అన్నాడు. ఆ మాట చాలా సార్లు అనేవాడు. ఒకరోజు ఉదయం అయిదు గంటలకి నన్ను వెంటబెట్టుకొని బి.వి.యల్. నారాయణ డాక్టరుగారి దగ్గరకి వెళ్లాడు. డాక్టర్ గారు నా సర్టిఫికేట్ చూసి, నేను కాలేజి చదవాలనే సంగతి విని, "నేను ఇంటర్ పాసైన తర్వాత చదువుకోవడానికి డబ్బులు లేకపోతే మా మామ నాకు సహాయం చేశాడు" అని తన గతం గుర్తుచేసుకొని గేటు దగ్గర మందుల షాపు దగ్గరికి వెళ్ళి యాభై రూపాయలు తీసుకొని గుంటూరు వెళ్ళండి అన్నాడు. ఆ రోజుల్లో యాభై రూపాయలు అంటే ఈనాటి అయిదు వందలకంటే ఎక్కువ. కాని ఇవేమి నా చదువుకు పనికిరావు. ఎలాగైనా నన్ను కాలేజి చదివించాలని పట్టుదలతో అమ్మ ఇల్లు కదలకుండా ప్రార్థన చేస్తుంది. ఆమె చేయగలిగింది అదే కదా! ఒకరోజు ప్రేరణ కలిగి బ్రేస్టడ్ దొరసాని దగ్గరకు వెళ్ళింది. హేనా రా! నీకోసం కబురు చేయాలనుకుంటున్నాను అంది దొరసాని. నేను కూడా మీ దగ్గరకు రావాలని ప్రేరణ కలిగి వచ్చాను అన్నది హన్నమ్మ. దేని విషయం? చెప్పు అంది దొరసాని. మీరెందుకు నన్ను పిలిపించాలనుకున్నారు? అంది హన్నమ్మ. రాత్రి నుండి నీ కొడుకు శ్యామ్ గుర్తుకొస్తున్నాడు? క్లొపేటలో యస్.యస్.యల్.సి. పాసయ్యింది శ్యామ్ ఒక్కడే కదా! కాలేజి చదివిస్తున్నావా? మీ అబ్బాయిని గుంటూరులో కాలేజి చదివించే పనైతే హాస్టల్‌కి అయ్యే ఖర్చంతా నేనే భరిస్తాను అంది. హన్నమ్మకు కన్నీళ్ళు ఆగలేదు. అది చూసి ఎందుకు ఏడుస్తున్నావు? అంది దొరసాని. లేదమ్మా దేవుడు గొప్పవాడని మరచి మేమిద్దరం ఎంతో బాధ పడుతున్నాము. ఈ సంవత్సరం చదివించలేము అనుకున్నాము అంది. దొరసాని ఇంట్లోకి వెళ్ళి ఒక కాగితం తీసుకొచ్చి కాలేజిలో సైన్స్ గ్రూపు తీసుకోమని శ్యామ్‌కి చెప్పు అని డబ్బు ఇచ్చి, ప్రార్థన చేసి పంపించింది.

హన్నమ్మ ఇంటికి వచ్చేటప్పటికి కృపాదానం ప్రార్థన గదిలో ఉన్నాడు. దొరసాని శ్యామ్ హాస్టల్‌కు డబ్బులు సహాయం చేస్తుందని భార్య చెప్పినపుడు మన ప్రభువు ప్రార్థన వినేవాడు అన్నాడు కృపాదానం. **( సశేషం)**

# కలిగిన వాటితో తృప్తిచెందండి

'ఆరోగ్యమే మహా భాగ్యము' అన్న నానుడి మనకు తెలుసు. అయితే మనిషి దేవుడు ఇచ్చిన ఆ మహా భాగ్యాన్ని మహా శాపంగా మార్చుకుంటున్నాడు. ఎలాగంటారా, దేవుడిచ్చిన ఆ ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి ధన సంపాదన కోసం మనిషి పడే ఆరాటం ఆ మనిషిని అనారోగ్యానికి గురిచేస్తుంది. *'దేవుడు నరులను యథార్థవంతులనుగా పుట్టించెను గాని వారు వివిధమైన తంత్రములు కల్పించుకొని యున్నారు' (ప్రసంగి 7:29).* దేవుడు మనుష్యులను యథార్థంగా పుట్టిస్తే మనుష్యులు ఎలాగైతే తమ సొంత ఆలోచనలతో ఆ యథార్థ తను పోగొట్టుకున్నారో, అలాగే, దేవుడు ప్రతి మనిషికి ఆశీర్వాదంగా ఆరోగ్యాన్ని దయచేస్తే, మనుష్యులు దానిని తమకు శాపంగా మార్చుకుంటున్నారు. ధనము విషయంలో *'తగినంత'* 'మితము' అనే మాటలు మనిషికి రుచించవు. ధన సంపాదన అనేది మనిషికి ఒక వ్యసనంగా మారింది. చాలామంది తాము సంపాదించిన ధనమంతా ఆరోగ్యం సంపాదించుకోడానికే ఖర్చు చేస్తుంటారు. హెల్త్ ఇన్సూరెన్స్ అని, లైఫ్ ఇన్సూరెన్స్ అని దేవుడిచ్చిన ప్రాణానికి, ఆరోగ్యానికి వెలకట్టి డబ్బు దాచుకుంటుంటారు. *'నేను నీకు ఆరోగ్యము కలుగజేసెదను' (యిర్మీయా 30:17)* అని దేవుడు చెప్పిన మాటలు నమ్మే ధైర్యం మనకు లేదు. ఆరోగ్యమన్నది మనుష్యులకు దేవుడిచ్చిన వరం. అలాంటి ఆరోగ్యాన్ని మనుష్యులు డబ్బుతో కొనాలను కుంటారు కానీ అది వారి వల్ల కాదు. డబ్బుతో నయంకాని ఎన్నో జబ్బులు మనకు తెలుసు. కేన్సర్, షుగర్, ఎయిడ్స్ ఇలాంటి మరెన్నో జబ్బులు మనిషి ధనాపేక్షకు ఒక సవాలు. వారు సంపాదించిన ఆస్తినంతా ఇచ్చినా వారి జబ్బు నయం కాదు. అలాంటి జబ్బులు నయం చేసుకోడానికి మరలా దేవుని దగ్గరకు రావాల్సిందే. జీవితాంతం కష్టపడి సంపాదించిన డబ్బంతా ఒక్క జబ్బుతో ఖాళీ. ఇదంతా అవసరమా? డబ్బు జోలికి వెళ్ళడం జబ్బులు తెచ్చుకోవడం, బాధలు పడటం, ఏడుపులు, పెడబొబ్బలు ఇవన్నీ మనిషి ఏరి కోరి తెచ్చుకొనేవే. *'యెహోవా ఆశీర్వాదము ఐశ్వర్యమిచ్చును' (సామెతలు 10:22)* అన్న వాక్యాన్ని డబ్బుతో పోలుస్తారు. మరి ఆ డబ్బుతో ఆరోగ్యాన్ని కొనలేనప్పుడు ఆ డబ్బు ఏం చేసుకుంటాము. నయంకాని జబ్బుతో మంచాన పడ్డ వాళ్ళకి డబ్బు అక్కరకు రాదు కదా. ఆరోగ్యం, తెలివితేటలు ఉన్నప్పుడే ఏమైనా సంపాదించగలము. యోబు సర్వం కోల్పోయినప్పుడు సాతాను దేవునితో *'తన ప్రాణమును కాపాడుకొనుటకై తనకు కలిగినది యావత్తును నరుడిచ్చును గదా'* (యోబు 2:4) అన్న మాటలకి అర్థం ఆరోగ్యం ఉంటే తిరిగి అన్నీ సంపాదించుకుంటాడు కదా అని. దేవుడిచ్చే ఆరోగ్యం, తెలివితేటలే మనకు ఐశ్వర్యము. దేవుని మాట విని, ఆయన ఆజ్ఞలకు లోబడి, ఆయనను ప్రేమిస్తే దేవుడు మనకు దయచేసిన ఆరోగ్యం మనకు ఆశీర్వాదంగా మారుతుంది. లేదంటే ఆ ఆరోగ్యమే మనకు శాపమై లేనిపోని రోగాలు తెచ్చుకొని, మనం కూడబెట్టుకున్న ఆస్తింతా హరించుకుపోతుంది. ఏ మాత్రమును ధనాపేక్ష లేక మనకు కలిగియున్న దేవుడిచ్చిన ఆరోగ్యం, తెలివితేటలతో తృప్తి చెందుదాము. ఈ లోకంలో ధనాపేక్ష లేకుండా దేవుని మీద ఆధారపడి, నిన్ను ఏ మాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను అన్న దేవుని కాపుదలలో నిశ్చింతగా బ్రతుకుదాం.

**'హన్నాకృప'** పత్రిక కావాలని అనేకమంది ఉత్తరాల ద్వారా, ఫోన్స్ ద్వారా అడుగుతున్నారు. "మీ పత్రిక ఫలానా చోట చూశాము. మా అధ్యాత్మిక జీవితానికి ఎంతో మేలు కరంగా ఉంది. దయచేసి మాకు కూడా పంపండి. మేము చందా కడతాము" అని అడుగుతున్నారు. అలా అడిగిన వాళ్ళందరికీ పంపాలంటే ఇప్పుడు చందా కట్టకుండా ఉచితంగా పత్రిక పొందుతున్న వాళ్ళందరికీ ఆపాలి. నేటి పరిస్థితులలో పత్రిక నిర్వహణ చాలా వ్యయప్రయాసలతో కూడుకొని ఉన్నప్పటికీ, కేవలం విశ్వాసము ద్వారానే ఈ పత్రిక నడుపగలుగుతున్నాము. అయితే పాఠకులు చందా కట్టడం తమ బాధ్యతగా గుర్తించాలి. ఎందుకంటే మీరు చందా కట్టటం వలన ఇంకా అనేకమందికి పత్రిక పంపడానికి సాధ్యమవుతుంది. సంవత్సరమంతటికీ కలిపి కేవలం 350/- రూపాయలు అన్నది ఎన్నతగినది కాదు. కావున పాఠకులు సహృదయంతో ఆలోచించి చందా కట్టవలసినగా ప్రభువు పేరట వేడుకొనుచున్నాను. **– ఎడిటర్**

13

# దేవుడు - సిరి

భూమి మీద మనిషి మనుగడంతా విశ్వాసమే. విశ్వాసం లేనిచోట సమాధానం, నెమ్మది, సంతోషము ఉండవు. ఏ క్షణాన్నయితే ఏ విషయాలలోనయితే, మన విశ్వాసము సన్నగిల్లుతుందో ఆ క్షణము శరీరంలోని గ్రంథులన్నీ అతిగా స్రవిస్తాయి.మన హృదయాన్ని ఏ స్థితిలోనైనా బలహీన పరిచేది అవిశ్వాసము. ఇప్పుడున్న సమృద్ధి కూడా రేపటి గురించిన అవిశ్వాసం మింగేస్తుంది.

ఏనాటి కీడు ఆనాటికి చాలు అన్నాడు యేసయ్య. ఇప్పుడు చేతిలో పది రూపాయి మాత్రమే కలిగియుండిన వ్యక్తి ఇంటిలో రహస్య ప్రదేశంలో పదివేలు దాచి ఉంచిన వ్యక్తి బ్యాంకులో పది లక్షలు దాచుకొనిన వ్యక్తికి, వీరందరికి కలిగే అనుమానాలు రేపటిని గూర్చిన అవిశ్వాసం. మనను గలిబిలి చేస్తూ ఉంటుంది.

కాకి ఏ మాత్రం అందమైన ముఖంకాని, స్వరం కాని లేనిది. దానిని ఎవరు ప్రేమించరు. మత్తయి సువార్తలో ఆకాశపక్షులను చూడుడి. అవి విత్తవు, కోయవు అని అంటే లూకాలో కాకులను గురించి ప్రత్యేకముగా చెప్పబడింది. కాకిని ఎవరు ప్రేమగా పిలిచి ఆహారం పెట్టరు. కాని ప్రభువు వాటిని పోషిస్తున్నాడు. ప్రభువుకు కాకి, కోకిల ఒకటిగానే కనిపిస్తున్నవి. భూమి మీదనున్న లాజరు, ధనవంతుడు ఒకే విధంగా కనిపిస్తున్నారు. అయితే వారి వారి హృదయ నెమ్మదిని వారే పొందారు. దేవుడు సర్వసృష్టిలోని మానవులందరూ ఎల్లప్పుడు సంతోష సమాధానము కలిగి జీవించేటట్లుగా సృష్టించి పోషిస్తున్నాడు.

నేటి మానవుడు కోటీశ్వరుడైన సాఫ్ట్‌వేర్ అయినా పూర్వకాలం లాగా కాదు, కుటుంబాలు పోషించబడటానికి మనం జ్ఞానంతో కుటుంబాన్ని నడపాలి. ఫ్యామిలీ ప్లానింగ్ చూడాలి అంటారు. ఎంత బుద్ధిలేనిమాట! ఎంత తెలివిగలవాడైనా ఎంత జ్ఞాని అయినా తన భవిష్యత్తు ఒక్కరోజు ముందుకు తను ఊహించినట్లుగా నడపలేడు. అందువలననే దేవుడు మనిషి ఆఖరిరోజు ఆఖరిశ్వాస ఎక్కడో ఎప్పుడో బయలుపరచలేదు. కాబట్టి తన జీవనమంతయు వేసిన బీద విధవరాలు ఖచ్చితంగా తన భవిష్యత్తును దేవుని సన్నిధిలో పదిలపరచుకున్నది. ఈ జీవనము మనదే అయితే మనం ఎన్నుకొనిన, లేక ఏర్పాటు చేసుకొనిన దినమున ఘడియలోనే యాత్రను ముగించాలి.

కాని అలా లేదే!

కాబట్టి నీకు కలిగి ఉంటేనే కాదు ఇతరులకు ఇవ్వవలసినది, నీ లేమిలో నుండి దేవునికి మొదటగా పొరుగు వానికి కొంత తీసి ప్రక్కన పెడుతున్నామంటే అర్థం ప్రభువు నన్ను పోషిస్తున్నాడు అని నమ్మకం. రెండు కాసులు వేసిన బీద విధవరాలు రేపు ప్రభువు నన్ను చూసుకుంటాడు అనే విశ్వాసం కలిగివుంది. ధనవంతుడైన అధికారియగు యవ్వనస్తునితో ప్రభువు నీ ఆస్థి అమ్మి బీదలకిమ్ము, నీవు వచ్చి నన్ను వెంబడించు అన్నాడు. యేసుప్రభువుకు ధనము అంటే ధనం కాదు, ధనాన్ని కూడా ఆయనే సృజించాడు, ధనమే దేవుని మీద ఆధారపడి జీవించటానికి అడ్డు వస్తుంది. నీ ధనమెక్కడ ఉంటుందో నీ హృదయం అక్కడ ఉంటుంది. హృదయం లేకుండా దేవున్ని ఎవరు విశ్వసించలేరు.

మనిషి పుట్టిన దగ్గర నుండి మట్టిలో కలిసేంత వరకు దేవునితోనే జీవించాలి. ఆలా జీవించాంటే దేవుని, మనిషిని వేరుచేసే 'సిరి' మన యొద్దకు రారాదు. మన ధనమును సంతోషంగా దేవుని యెడల నిండైన విశ్వాసముతో దాని అవసరము ఉన్నవారికి ఇవ్వాలి. హృదయపూర్వకంగా ఇవ్వాలి అంటే దేవుని మీద ఆనుకొనియున్న హృదయం మనం కలిగి యుండాలి.

మన జీవితాలను నడిపించేది ధనము కాదు గాని, సంతుష్టికరమైన దైవభక్తి గొప్ప లాభసాధనమైయున్నది.

# విరిగి నలిగిన హృదయము

'నా మనస్సు విరిగి పోయింది' అని మనుష్యులు అనడం మనం వింటుంటాము. అంటే ఎదుటి వారి మీద కోపం తారాస్థాయికి చేరినప్పుడు, వారి మీద అసహ్యం కలిగినప్పుడు వాళ్ళ మనసు విరిగిపోతుంది. ఎవరినిబట్టి అయితే మనసు విరిగిపోతుందో వారిని వాళ్ళ మనసులో నుండి తీసేసు కుంటారు. ఎదుటివారినిబట్టి కాకుండా మన మనస్సు మనం ఎలా విరుచుకోగలము? మన హృదయాన్ని ఎలా నలగ గొట్టుగలము? మనకి విరిగి నలిగిన హృదయం ఎప్పుడు వస్తుందంటే మనకి మనం గొప్పతనం ఆపాదించుకోనప్పుడు. అలా ఆపాదించుకోకుండా ఉండాలంటే దేవుడు మనలో ఉండాలి. తన్ను తాను తగ్గించుకొనుమని యేసు ప్రభువు తన బోధలలో ఎన్నో సందర్భాలలో చెప్పాడు. 'విరిగి నలిగిన హృదయమే నాకు ఇష్టమైన బలి' అని దేవుడు చెప్పినప్పటికీ, విరిగి నలిగిన హృదయము లేకుండానే దేవుని దగ్గరకు వస్తారు. ఈ లోకానుసారమైన హృదయముతోనే దేవుడు మనల్ని, మన ప్రార్ధనలను అంగీకరించాలని కోరుకుంటారు. ఈ భూమ్మీద మనం ఏ స్థితిలో ఉన్నప్పటికి అది తాత్కాలికమే. తాత్కాలికమైన ఈ జీవితాన్ని దేవుని ఇష్టప్రకారం కాకుండా మన ఇష్టప్రకారం జీవించాలని కోరుకుంటాము కాబట్టి మన ఇష్టాల్ని దేవుడు అంగీకరించాలనుకుంటాము. మనం ఎప్పుడు చనిపోతామో మనకు తెలియదు. అయినా కానీ మనం బతికినంత కాలం భవిష్యత్ గురించిన ప్రణాళికలు వేస్తూనే ఉంటాము. గొప్పగా బతకాలి అన్న ఆశ, అందుకోసం మనం పడే పాట్లు, సంపాదించుకున్న సంపద, మనల్ని గర్వించే స్థితిలోకి నెట్టి వేస్తుంది. విరిగి నలిగిన హృదయము కలిగిన వారు గొప్పగా బ్రతకాలని కాని, ధనవంతులవ్వాలని కాని ఎప్పటికీ కోరు కోరు. అలా కోరుకొనే వారు ఎవ్వరైనా సరే, దేవుని పని చేసేవారైనా సరే ఖచ్చితంగా దేవునికి దూరమవుతారు. ఈ లోకంలో గొప్పగా బ్రతకాలనుకొనే వారికి దేవుడు ఎప్పుడూ దూరంగా ఉంటాడు. ఎందుకంటే *'మనుష్యులలో ఘనముగా ఎంచబడునది దేవుని దృష్టికి అసహ్యము' (లూకా 16:15).* అవసరానికి మించిన ధనము ఉన్నవారు నయము కాని రోగము వస్తే తప్ప తమ అవసరాలకి దేవుని మీద ఆధారపడే పరిస్థితి రాదు. డబ్బు సమకూరేకొద్ది మనకు తెలియకుండానే మనం దేవునికి దూరమైపోతాము. ఎవరైతే దేవునికి దూరంగా ఉంటారో వారు ఈ లోకానికి దగ్గరై సాతాను యొక్క దూతలుగా ఉంటారు. అయితే ఎవరైతే దేవునిలో ఉంటారో వారికి విరిగి నలిగిన హృదయం వస్తుంది. వారు అందరినీ ప్రేమిస్తారు. *'ఎవడు దీనుడై నలిగిన హృదయము గలవాడై నా మాట విని వణకుచుండునో వానినే నేను దృష్టించుచున్నాను' (యెషయా 66:2)* అని దేవుడు సెలవిచ్చాడు. అంటే ఎవరైతే దీనత్వము కలిగి, విరిగి నలిగిన హృదయముతో దేవున్ని ఆరాధిస్తారో, దేవునికి భయపడతారో వాళ్ళని మాత్రమే దేవుడు చూస్తుంటా డని చెప్పాడు. మరి మనం దేవున్ని సంతోషపెట్టాలంటే మనల్ని మనం తగ్గించుకొని, విరిగి నలిగిన హృదయంతో దీనత్వము కలిగి ఉందాము. మనం దీనమనస్సు కలిగి మనల్ని మనం తగ్గించుకోవడం వలన ఇతరుల ముందు చులకన అవుతా మేమో అన్న భావన మనకు కలగొచ్చు. అయితే సమయం వచ్చినప్పుడు ఎవరి దగ్గర మనం తగ్గించుకున్నామో, ఎవరి కోసం విరిగి నలిగిన హృదయం కలిగి ఉన్నామో వారి ఎదుటే దేవుడు మనల్ని హెచ్చిస్తాడు. కాబట్టి దేవుడు తగిన కాలమందు మనలను హెచ్చించునట్లు విరిగిన నలిగిన హృదయము కలిగి ఉందాము. దేవున్ని ప్రేమించే ప్రతి ఒక్కరికీ విరిగి నలిగిన హృదయం వస్తుంది. మరి మీరు దేవున్ని ప్రేమిస్తున్నారా?

**దయచేసి పత్రిక కొరకు మీరు పంపించే చందా మనియార్డర్ ద్వారా పంపదలుచుకుంటే ఈ క్రింద అడ్రసుకు పంపగలరు.**

కె. ఇమ్మానియేల్ రాజేంద్ర,
ఎడిటర్, హన్నాకృప ఆధ్యాత్మిక మాసపత్రిక
6వ లైను, క్లౌపేట, ఒంగోలు-523001
ప్రకాశం జిల్లా, ఫోన్: 9440217726

# పరిశుద్ధ గ్రంథ పరిశోధనా పట్టిక - 11

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | ■ | 3 | | 4 | ■ | 5 | 6 |
| 7 | | | | ■ | 8 | | | |
| | ■ | ■ | 9 | 10 | | ■ | ■ | |
| ■ | 11 | 12 | ■ | | ■ | 13 | 14 | ■ |
| 15 | | | | | | | | |
| ■ | 16 | | ■ | | ■ | 17 | | ■ |
| 18 | ■ | ■ | 19 | | | ■ | ■ | 20 |
| 21 | 22 | | | ■ | 23 | | | |
| 24 | | ■ | 25 | | | ■ | 26 | |

**అడ్డం :**

1. బలమైన దానిలోనుండి ----వచ్చెను (న్యాయా) (2)
3. యెహోవా లెబానోను దేవదారు వృక్షములను --- గా విరచును (3) (కీర్తన)
5. --- రెక్కల మీద (ఆయన) ప్రత్యక్షమాయెను. దావీదు చేసిన స్తోత్రగీతం (2) (2సమూ)
7. ముండ్లతుప్పలును -----లును దాని మీద పెరిగిన యెడల...కాల్చివేయబడును (4) (తిరగబడింది) (హెబ్రీ)
8. బేతనియలోని సీమోను ---- (4) (మార్కు)
9. యేసు దేహమునకు సుగంధద్రవ్యములను కొనిన స్త్రీలలో ఒకరు (3) (మార్కు)
11. ఫరో కలలో వచ్చిన జంతువు తిరగబడింది (2) (ఆది)
13. ---- నీ కట్టడలను గైకొనునట్లు నాప్రవర్తన స్థిరపడి యుండిన నెంత మేలు (2) (తిరగబడింది) (కీర్తనలు)
15. యేసు రూపాంతర కొండమీదకు యేసుతో వెళ్ళిన శిష్యులు (9) (మార్కు)
16. యోసేపు ఎవరి కుమారుడు (2) (లూకా)
17. ఊజు దేశపు యథార్థవర్తనుడు (2) (యోబు)
19. తిరగబడిన ప్రధానయాజకుడు, అన్న అల్లుడు (3) (యోహాను)
21. మహనయీము నాటకమంత వింతైనది ఎవరు? (4)(తిరగబడింది)(పరమగీతం)
24. నాలుక సర్వశరీరమునకు ఏమి కలుగుజేయును (4) (యాకోబు)
26. దేవుడు పాపుల ----ఆలకింపడని యెరుగుదము (తోక తెగింది) (2) (యోహాను)
27. తిరగబడిన యాకోబు బావి గల ఊరు (3) (యోహాను)
28. యేసు ఉన్న దోనె వేటి చేత కప్పబడెను ? (ఏకవచనం) (2) (మత్తయి)

**నిలువు :**

1. ద్రాక్షావల్లిని నేను. మీరు....? (3) (యోహాను)
2. ఆశతీరుట ప్రాణమునకు --- (2) (తిరగబడింది) (సామెతలు)
3. జక్కయ్య తన ఆస్తిలో ఎంత బీదలకిచ్చెను? (3) (తిరగబడింది) (లూకా)
4. మందిరము చుట్టు గోడకు అడుగడుగు పొడుగు గల --- నాటబడియుండెను (3) (యెహెజ్కేలు) (తిరగబడింది)
5. తిరగబడిన షోమేరు కుమారుడు (2) (1దిన)
6. ఆహారమును రుచిచూచునది తిరగబడింది (3) (యోబు)
10. ఆకాను చంపబడిన స్థలము (5) (తారుమారైంది) (యెహోషువ)
11. పాపము ఆజ్ఞను --- చేసుకొనెను (3) (రోమా) (తిరగబడింది)
12. లోతు సంతానపు స్వాస్థ్యదేశము (2) (ద్వితియో)
14. ఒమ్రి కుమారుడు (3) (1రాజులు) ( అ కాదు ఆ)
18. రాజు మరచిన కలలో ఏమి చూచెను (3) (దానియేలు)
19. యిర్మీయాను బొండలో వేయించిన ఇమ్మేరు కుమారుడు (3) (యిర్మీయా)
20. వేటివలె వివేకులై ఉండాలి (3) (మత్తయి)
22. దయ్యములును --- వణకుచున్నవి (2) (తిరగబడింది) (యాకోబు)

1. AUTHOR does hereby assign, transfer, and convey unto ASSIGNEE, the entire right, title, and interest in and to said WORKS and in and to any and all copyrights on said WORKS that may arise and/or may be granted in the Andhra Pradesh/India and any foreign country, and including each and every derivative WORK arising from said WORKS.

2. AUTHOR does hereby covenant and agree to cooperate with ASSIGNEE whereby ASSIGNEE may enjoy to the fullest extent the right, title, and interest herein conveyed. Such cooperation shall include:

a) Prompt execution of all papers which are deemed necessary or desirable by ASSIGNEE to perfect in it the right, title, and interest herein conveyed;

b) Prompt execution of all petitions, oaths, specifications, declarations or other papers which are deemed necessary or desirable by ASSIGNEE for obtaining copyright registration in the Andhra Pradesh/India and/or foreign countries covering said WORKS or works derived from said WORKS; and

c) Prompt assistance and cooperation in the prosecution of legal proceedings involving said WORKS or derivative works therefrom, said registrations granted thereon, including proceedings before any Copyright Office of the Andhra Pradesh/India or any foreign country, and court actions, provided, however, that the expense which may be incurred by said AUTHOR in lending such assistance and cooperation be paid by ASSIGNEE.

3. The terms, covenants, and provisions of this assignment shall inure to the benefit of ASSIGNEE, its successors, assigns, and/or other legal representatives, and shall be binding upon said AUTHOR, his respective heirs, legal representatives, and assigns.

4. AUTHOR warrants and represents that he has not entered into any assignment, contract, or understanding in conflict herewith.

NOTARY

ATTESTED

B. SURYANARAYANA
Advocate Notary
Prakasam (Dt) (A.P.) India
Cell: 9573909169